**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 97003 70499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P. VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం : 97003 70499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 26-10-2025 | సంపుటి : 11 | సంచిక : 254 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# ఈ దశాబ్దం మోదీదే

**సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు**
**ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాల అమలు**
**జాతీయవార్తా సంస్థ ఇంటర్వ్యూలో చంద్రబాబు**



అమరావతి,అక్టోబర్25: ఈ దశాబ్దం మోదీదే అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వమని కొనియాడారు.కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు తీసుకువస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల హామీ 'సూపర్ సిక్స్'ను విజయవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. బిహార్ సీఎం నీతీశ్ కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తానని వెల్లడించారు. 'భారత్‌లో ఎంతో ఆసక్తిని కలిగించే అంశాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఎన్నికల్లో విజయం సాధిస్తూనే ఉంటారు. గతంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2014 నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్నారు. మరో నాలుగు సంవత్సరాలు ఆయనే ఉంటారు. ఈ దశాబ్దం మోదీ (ఖఓ ఓనీటతి)దే. అంటే ఆటోమెటిగ్గా భారతీయులదే' అని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై చంద్రబాబు మాట్లాడారు. వాటివల్ల ప్రజల సేవింగ్స్ పెరుగుతాయని తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగం, ఇతర వ్యాపారవేత్తలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఏ దేశ తలసరి ఆదాయంలోనైనా ఆ దేశంలో నివసించే భారతీయులదే ఆధిపత్యం అని ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు. వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించారు. వచ్చే నెలలో ఆర్సెలార్‌మిత్తల్ నిప్పాన్ స్టీల్ ఎ÷-లాంట్‌కు ఆంధ్రాలో శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, ఉద్యానరంగం, లాజిస్టిక్స్, రాజధాని నగరం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 750 వరకు సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామంటూ రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి పేర్కొన్నారు. అలాగే తెలుగు కమ్యూనిటీ గురించి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఒకరోజు ఈ గ్రహంపై అత్యంత ప్రభావవంతమైన సమాజంగా తెలుగు కమ్యూనిటీ నిలుస్తుందని, ఆ దిశగా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. గత 15 నెలల్లో తమ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించిందని, మరో రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

# 'మొంథా' తుపానుపై అప్రమత్తంగా ఉండాలి..

**అధికారులకి సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు**

అమరావతి, అక్టోబరు25 (: 'మొంథా' తుపాను వస్తోందని.. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకూడదని ఆదేశించారు. ముందస్తు జాగ్రత్త చర్యలతో తక్షణం సన్నద్ధమవ్వాలని సూచించారు సీఎం చంద్రబాబు. అత్యవసర సేవలకు ఆటంకం లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ఇవాళ(శనివారం) జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు 'మొంథా' తుపానుపై అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.





**అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: పవన్ కల్యాణ్**

మొంథా తుపానుపై అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఇవాళ(శనివారం) టెలి, వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా అధికారులతో పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు పవన్ కల్యాణ్.
తుపాను కాకినాడ పరిసరాల్లో తీరం తాకే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలకు ఎప్పటికప్పుడూ సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు రైతులకి ముందస్తు సమాచారం ఇవ్వాలని మార్గనిర్దేశం చేశారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో కాకినాడ జిల్లా కలెక్టర్‌కి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో కాకినాడ వెళ్లి దగ్గరుండి సమీక్షిస్తానని పేర్కొన్నారు. అయితే, ఈ పరిస్థితుల్లో కాకినాడ వెళ్లవద్దని పవన్‌ను కోరారు అధికారులు.

# లాలూ, రబ్రీ ప్రభుత్వం వస్తే మళ్లీ ఆటవిక పాలనే : అమిత్ షా

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీనియర్ బీజేపీ నాయకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన మాటల జోరును పెంచారు. శనివారం ఖగారియా లో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడిన షా.. ప్రతిపక్ష కూటమిపై దుమ్మెత్తిపోశారు. ప్రతిపక్ష మహాఘట్బంధన్‌కు ఓటువేస్తే ఆటవిక పాలనను కొనితెచ్చుకున్నట్లేనని ఓటర్లను షా హెచ్చరించారు.ఎన్డేయే సర్కారు బీజేపీని అభివృద్ధిపథంలో నడిపించిందని అమిత్ షా అన్నారు. మళ్లీ అధికార కూటమినే గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఆటవిక పాలన కావాలో, అభివృద్ధి పాలన కావాలో మీరే తేల్చుకోవాలని అన్నారు. లాలూ, రబ్రీదేవీల సర్కారు వచ్చిందంటే.. దాంతోపాటు జంగిల్‌రాజ్ కూడా వస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్డీయేని గెలిపిస్తే అభివృద్ధి చెందిన బీహార్‌ను చూస్తారని చెప్పారు.ఎన్డీయే కూటమి ఐదుగురు పాండవులతో కూడిన కూటమి అని, ఈ కూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో అన్నీ విజయాలేనని షా అన్నారు. ఈ మహాఘట్బంధన్, లఠ్బంధన్‌లు రికార్డు స్థాయిలో అవినీతికి పాల్పడ్డాయని షా ఆరోపించారు. 'వాళ్లు బీహార్‌ను అభివృద్ధి చేస్తారా..?' అని ప్రశ్నించారు. నయాపైసా కూడా అవినీతికి పాల్పడని నరేంద్రమోదీ, నితీశ్‌కుమార్‌లతోనే బీహార్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు.



# బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం

**రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలకు అవకాశం**
**తెలంగాణలోని ప్రాంతాలకు కూడా వర్షప్రభావం**
**మంగళవారం నాటికి తీవ్ర తుపాన్‌గా మారే ప్రమాదం**

అమరావతి,అక్టోబరు25 ): ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గంటకు 7 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులుతోందని తెలిపారు. ప్రస్తుతానికి పోర్ట్‌బ్లెయిర్ కి 440 కిలోమీటర్లు.. విశాఖపట్నానికి 970 కిలోమీట ర్లు.. చెన్నైకి 970 కిలోమీటర్లు, కాకినాడకి 990 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కి 1040 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయిందని వివరించారు. ఇది పశ్చిమ - వాయువ్య దిశగా కదులుతూ, ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా.. సోమవారం ఉదయానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు.



మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఉత్తర - వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం రాత్రి తీరం దాటే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మచిలీపట్నం - కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వివరించారు. తీరం దాటే సమయంలో గరిష్టంగా గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కి తుపాను ముప్పు పొంచి ఉంది. దూసుకొస్తున్న 'మొంథా' తుపానుగా నామకరణం చేశారు. . రాష్టంలో తీరం దాటే అవకాశం ఉంది.

# ఎపి ప్రగతిలో కొత్త భాగస్వామ్యం

**ఆస్ట్రేలియా పర్యటనపై లోకేశ్**

హైదరాబాద్,అక్టోబర్25: ఆస్ట్రేలియాలో 7 రోజుల పర్యటనతో.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి దిశగా కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. నాలుగు నగరాల పర్యటనలో విశ్వవిద్యాలయాల సందర్శన, పారిశ్రామికవేత్తలతో భేటీలు జరిగాయని తెలిపారు. క్రీడలను శక్తివంతమైన రంగంగా అభివృద్ధి చేసే అవకాశాలు విస్తారంగా ఉన్నాయన్నారు. భారతదేశం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతోందని చెప్పారు. ఈ సమయంలో, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శక్తి బలోపేతం కావడం కీలకమని పేర్కొన్నారు. ఈ పర్యటన ఫలాలు త్వరలోనే ఆంధప్రదేశ్‌కు ప్రయోజనకరమైన భాగస్వామ్యాలుగా మారతాయని లోకేశ్ ఆకాంక్షించారు.



# రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్

**వైకాపా అక్రమాలను బయటకు తీస్తున్నాం**
**స్థానిక ఎన్నికలు అజెండగా కృష్ణా నేతల భేటీ**
**మంత్రి కొల్లు రవీంద్ర మరోమారు హెచ్చరిక**



విజయవాడ,అక్టోబరు25 : వైకాపా పాలనలో జరిగిన అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామని మంత్రి కొల్లు రవీంద్ర మరోమారు హెచ్చరించారు. రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని నాసిరకం బ్రాండ్లు అమ్మిన జగన్‌కు.. మద్యం గురించి నీతులు మాట్లాడే అర్హత లేదని తేల్చి చెప్పారు. విజయవాడలో ఉమ్మడి కృష్ణా జిల్లా కూటమినేతల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు అజెండాగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాన్ని కూటమి నేతలు ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో సీఎంని కలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. మాజీ మంత్రులు పేర్ని నాని, జోగి రమేశ్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. ప్రజలు జగన్‌ని నమ్మే పరిస్థితిలో లేరని కొల్లు అన్నారు. కుటుంబంలో వచ్చినట్లే పార్టీలోనూ చిన్న చిన్న గొడవలు రావడం సహజమని, తిరువూరు విషయాన్ని ముఖ్యమంత్రి చూసుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.జగన్ మోహన్‌రెడ్డికి డేటా సెంటర్ అంటే ఏంటో కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విశాఖలో గూగుల్ ఏర్పాటును కూడా తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారు పాలన చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. ఉమ్మడి కృష్ణ జిల్లా కూటమి నేతల సమావేశం స్థానిక సంస్థల ఎన్నికలే అజెండాగా జరిగింది. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలవాలని నేతలు నిర్ణయించారు. మాజీ మంత్రులు పేర్ని నాని , జోగి రమేష్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని... ఇక నుంచి వైసీపీ నేతల విమర్శలపై ఉమ్మడి జిల్లా నేతలతో సమష్టిగా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం ఇప్పటి నుంచి సిద్ధం చేసుకోవాలని కూటమి నేతలు నిర్ణయించారు.

# మూసాపేటలో అగ్ని ప్రమాదం..

**గోడౌన్ ఆక్టివిటీస్‌పై ఆరా..**

హైదరాబాద్: మూసాపేటలోని ఇన్లాండ్ కంటైనర్ డిపోలో ఇవాళ(శనివారం) అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. దీనిపై మేడ్చల్ డీఎఫ్ఓ శ్రీనివాస్ ంఃఔతో మాట్లాడారు. ఉదయం 8:45 నిమిషాలకు అగ్నిప్రమాదంపై కంట్రోల్ రూమ్‌కు కాల్ వచ్చిందని తెలిపారు. వెంటనే వివిధ ప్రాంతాలకు చెందిన ఆరు ఫైరింజన్లు ఘటన స్థలికి చేరుకున్నాయని చెప్పుకొచ్చారు. ఆరు ఫైర్ వాహనాలు, నలభై మంది ఫైర్ ఫైటర్స్ రెండు గంటల పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపు చేశామని స్పష్టం చేశారు. సకాలంలో స్పందించడం వల్ల ఎక్కువ నష్టం వాటిల్లలేదని అన్నారు. గోడౌన్ ఆక్టివిటీస్‌పై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.గోడౌన్‌లో సీజ్ చేసిన లిక్కర్‌తో పాటు, రైల్వే షిప్పింగ్ మెటీరియల్ కూడా ఉందని డీఎఫ్ఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. కస్టమ్స్ డ్యూటీ చెల్లించని సీజ్ చేసిన మెటీరియల్‌ను కస్టమ్స్ అధికారులు గోడౌన్‌లో భద్రపరిచారని చెప్పారు. కాగా, మూసాపేటలోని ఇన్లాండ్ కంటైనర్ డిపోలో అగ్ని ప్రమాదం జరిగింది. కస్టమ్స్ క్లియర్ కాని లిక్కర్‌ను కస్టమ్స్ అధికారులు గోడౌన్‌లో భద్ర పరిచారు. లిక్కర్ భద్రపరిచిన గోడౌన్‌లోనే అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వెంటనే గోడౌన్ సిబ్బంది ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం మేరకు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పేశారు.



# గొడవలు లేకుండా ఉంటాయా

## కొండా కొత్త లాజిక్...

హైదరాబాద్, అక్టోబరు 25,)ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మంత్రుల మధ్య గొడవలు అనేవి సర్వ సాధారణంగా మారిపోయాయి. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి, దుద్దిల్ల శ్రీధర్ బాబు మధ్య ఇటీవల విభేదాలు చోటుచేసుకున్నాయి. ఒకరిద్దరు మంత్రులు అయితే బహిరంగంగానే విమర్శలు చేసుకున్నారు. చివరికి క్షమాపణలతో ఆ అంకం ముగిసిపోయింది. ఆ తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ కొండా సురేఖ అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది. మేడారం అభివృద్ధి పనుల కాంట్రాక్ట్ విషయంలో వీరిద్దరి మధ్య విభేదాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది.కొండా సురేఖ ఓ ఎస్ డి సుమంత్ ను అరెస్ట్ చేయడానికి ఏకంగా తెలంగాణ పోలీసులు ఆమె ఇంటికి వెళ్తే.. సురేఖ కుమార్తె సుస్మిత అడ్డగించారు. అంతేకాదు ముఖ్యమంత్రి రేవంత్, ఇతర మంత్రులపై ఆమె తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఒకానొక దశలో ఓ సిమెంట్ కంపెనీ వ్యవహారంలోనే ఇదంతా జరిగిందని.. సుమంత్ ను ఎలా అదుపులోకి తీసుకుంటారని సుస్మిత ప్రశ్నించింది. మంత్రుల మధ్య విభేదాలు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి ఆయుధంగా మారాయి. దీంతో తమ అనుకూల మీడియా, సోషల్ మీడియా ద్వారా భారత రాష్ట్ర సమితి విపరీతంగా నెగిటివ్ ప్రచారం చేసింది. దీనివల్ల అధికార కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికర వాతావరణ ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు. పరిస్థితిని సద్దుమణిగించారు.ఇప్పుడిక కొండా సురేఖ నేరుగా రంగంలోకి వచ్చి.. ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పారు. అంతేకాదు కుటుంబం అన్నాక గొడవలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు సర్వసాధారణమని.. దానిని భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదని సురేఖ వివరించారు. ఈ పరిణామాన్ని గులాబీ పార్టీ మరో విధంగా ప్రచారం చేస్తోంది. బీసీ మంత్రితో రేవంత్ క్షమాపణ చెప్పించుకున్నారని.. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని చెబుతున్న ముఖ్యమంత్రి.. చివరికి ఆ సామాజిక వర్గంతోనే తనకు క్షమాపణ చెప్పించుకుంటున్నారని ఉల్టా ప్రచారాన్ని మొదలుపెట్టింది. కేటీఆర్ పై చేసిన ఆరోపణలపై కొండా సురేఖను ఒక విధంగా విమర్శించిన ఆ పార్టీ.. ఇప్పుడు రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పగానే మరో విధంగా మాట్లాడుతోంది. ఏది ఏమైనప్పటికీ మంత్రుల మధ్య విభేదాలను గులాబీ పార్టీ తనకు అనుకూలంగా మలచుకుంటున్నది.కేబినెట్ సమావేశంలో ఎజెండా చర్చ ముగిసిన వెంటనే సీఎం రేవంత్ అధికారులను సమావేశం నుంచి బయటకు పంపించారు. తర్వాత మంత్రులతో సుమారు గంటన్నరపాటు అంతర్గతంగా చర్చించారు. ఈ సమయంలో మంత్రుల మధ్య విభేదాలు, ఎక్సైజ్ శాఖ వివాదం, కొండా సురేఖ?ఓఎస్డీ వ్యవహారం, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయివాణిజ్య పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయం నేపథ్యంలో జరిగిన పరిణామాలపై కూడా చర్చ జరిగింది. ఈ అంశాన్ని బహిరంగంగా ప్రస్తావిస్తూ కుటుంబ సభ్యుల పేర్లు లాగడంపై ఒక మంత్రిపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఇద్దరూ "తప్పు అర్థం వచ్చినందున తొందరపడ్డాం" అని చెప్పినట్లు సమాచారం.సీఎం హెచ్చరికల తర్వాతే కొండా సురేఖ రాత్రి జరిగిన మీడియాతో మాట్లాడారు. "నా కుమార్తె వ్యాఖ్యల వల్ల గౌరవ ముఖ్యమంత్రి గారికి బాధ కలిగితే క్షమించండి" అని తెలిపారు. ఇదే సంఘటనపై జూపల్లి కృష్ణారావు కూడా "రిజ్వీ వీఆర్ఎస్‌కి నేను పంపిన లేఖతో ఎలాంటి సంబంధం లేదు" అంటూ కేటీఆర్ ఆరోపణలను ఖండించారు. ఈ పరిణామాలతో కొంతకాలంగా కొనసాగుతున్న మంత్రుల మధ్య ఉద్రిక్తతలు కొంత సమసిపోయినట్లే. తదుపరి ఎన్నికల్లో పార్టీ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని సీఎం రేవంత్ మంత్రులకు దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాల ప్రభావం, బీసీ రిజర్వేషన్లపై కొనసాగుతున్న చట్టపరమైన అంశాలు చర్చించారు. రాబోయే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల వ్యూహాన్ని సమష్టిగా రూపొందించాలని సీఎం సూచించినట్లు తెలిసింది.మొత్తంగా మంత్రుల వ్యవహార శైలిపై సీఎం రేవంత్ ఇచ్చిన కఠిన సందేశం ప్రభుత్వం అంతర్గత సమన్వయాన్ని పునరుద్ధరించేందుకు ప్రారంభమైన చర్యగా కనిపిస్తోంది. ఇటీవలి వివాదాలు, విభేదాలకు ముగింపు పలకడం ద్వారా రాజకీయ ఇమేజ్ కాపాడుకోవాలన్న వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. తర్వాత జరిగే కేబినెట్ సమావేశమే ఈ మార్పుల ఫలితాలను ప్రతిబింబిస్తుంది.

# మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు షురూ

హైదరాబాద్ అక్టోబరు 25, )సుమారు 40 ఏళ్లుగా హైదరాబాద్ నగర ప్రజలకు సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు ప్రారంభమయ్యాయి. మూసీ నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ వంతెన ప్రమాదకరంగా మారినట్లు జీహెచ్ఎంసీ అధికారులు నిర్ణయించారు. అంబర్‌పేట , దిల్‌సుఖ్‌నగర్‌లను కలిపే ఈ వారధి ఇక కనిపించదనే భావోద్వేగం స్థానికుల్లో వ్యక్తమైంది. పాత వంతెన స్థానంలో నూతన హై లెవల్ వంతెన నిర్మాణం వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఏళ్ళ తరబడి తమ నిత్య జీవితంలో భాగమైన ఒక నిర్మాణం కళ్లెదుటే కూలిపోవడం స్థానిక ప్రజలకు తీవ్ర భావోద్వేగాన్ని కలిగిస్తుంది. హైదరాబాద్ నగరంలో దాదాపు నాలుగు దశాబ్దాల(40 ఏళ్లు) పాటు రెండు ప్రాంతాల మధ్య వారధిగా ఉన్న పాత మూసారాంబాగ్ వంతెన విషయంలో ఇదే జరిగింది. అది కేవలం వంతెన మాత్రమే కాదు.. అనేక జ్ఞాపకాలకు, అనేక ప్రయాణాలకు సాక్షిగా నిలిచిన చరిత్ర. ఇక ఆ పాత వంతెన కనపించదనే ఆలోచన స్థానికులను కలవరపరిచింది. అంతే కాకుండా.. కొంత మంది బ్రిడ్జి కూల్చివేత పనులను ఆపాలని.. కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాతనే కూల్చివేయాలంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.హైదరాబాద్ మహానగరానికి ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెనను ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కూల్చివేసేందుకు అధికారులు నిర్ణయించారు. అంబర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాలను కలుపుతూ మూసీ నదిపై నిర్మించిన ఈ వంతెన కూల్చివేత పనులు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి.గతంలో నగరంలో భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ మూసీ నది ఉప్పొంగి, వంతెన మునిగిపోయేది. ప్రయాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. ఇటీవల వచ్చిన భారీ వరదల కారణంగా వంతెన కోతకు గురైంది. సుమారు 40 ఏళ్లుగా నగర ప్రజలకు సేవలు అందించిన ఈ వంతెన, నిరంతర వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నట్లు నిపుణులు పరిశీలించిన తర్వాత ప్రభుత్వానికి నివేదించారు. వాహనాల రాకపోకలకు వంతెన సురక్షితం కాదని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు తేల్చడంతో.. కూల్చివేత అనివార్యమైంది.పాత వంతెన కూల్చివేతతో.. ఆ స్థానంలో నిర్మిస్తున్న కొత్త హై లెవెల్ వంతెన పనులను వేగవంతం చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. వచ్చే ఏడాది మార్చి లేదా జూన్ నాటికి కొత్త వంతెన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త వంతెన వరదలు వచ్చినప్పటికీ వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉపయోగపడుతుంది. ఈ నిర్మాణ పనులు పూర్తయ్యేంత వరకు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేసి .. అంబర్‌పేట నుంచి దిల్‌సుఖ్‌నగర్ వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నా యంగా గోల్నాక వంతెనపై నుంచి ప్రయాణించాలని అధికారులు సూచించారు.

# మరోసారి తీవ్ర వివాదాల్లో తెలంగాణ యూనివర్సిటీ

నిజామాబాద్ అక్టోబరు 25, నిజామాబాద్ జిల్లా డిచ్పల్లిలోని చిక్కుకుంది. వర్సిటీలో అక్రమ పదోన్నతుల తతంగం తెరపైకి రావడం, ఈ వ్యవహారం వెనుక పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడం తీవ్ర కలకలం రేపుతోంది. 2014 నాటి వివాదాస్పద నియామకాలకు సంబంధించిన కేసు కోర్టులో నడుస్తుండగానే, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు కట్టబెట్టేం దుకు ఉన్నతాధికారులు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.యూనివర్సిటీలో 2014లో జరిగిన నియామకాలు మొదటి నుంచీ వివాదాస్పదంగా ఉన్నాయి. సుమారు 30 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 20 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలపై అప్పట్లో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఈ నియామకాలపై కొందరు హైకోర్టును ఆశ్రయించగా, డబ్ల్యూపీ నెం. 11135 కింద కేసు విచారణలో ఉంది. ఈ నియామకాలు, తదనంతర చర్యలు కోర్టు తుది తీర్పునకు లోబడే ఉండాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ, వర్సిటీ అధికారులు ఆ వివాదాస్పద నియామకాల జాబితాలో ఉన్నవారికే ఇప్పుడు పదోన్నతులు ( కెరీర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్) కల్పించేందుకు ఫైళ్లను పరుగులు పెట్టిస్తున్నారని సమాచారం.పదోన్నతుల కోసం మొదట జీవో 14 ప్రకారం దరఖాస్తులు స్వీకరించిన అధికారులు, ఇప్పుడు కొందరికి లబ్ధి చేకూర్చేందుకు జీవో15ను కూడా తెరపైకి తెచ్చారని ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం పదోన్నతి పొందాలంటే నిర్దిష్ట సంఖ్యలో పరిశోధన పత్రాలు (రీసెర్చ్ పేపర్లు) యూజీసీ కేర్ లిస్టో ప్రచురితమై ఉండాలి. అయితే, ప్రస్తుతం పదోన్నతుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో చాలా మందికి, కనీసం ఒక్కరికి కూడా నిబంధనల ప్రకారం సరైన పరిశోధన పత్రాలు లేవన్నది బహిరంగ రహస్యం. పాత జీవో ప్రకారం అవసరమైన అర్హతలు, పరిశోధన పత్రాలు లేకపోయినా, ఉన్నతాధికారులు కేవలం ముడుపులే కేంద్రంగా అనర్హులకు అందలమెక్కిస్తున్నారని తీవ్ర విమర్శలు వస్తున్నాయి.వర్సిటీలోని కామర్స్, లా, ఫార్మసీ, కంప్యూటర్ సైన్స్ వంటి అన్ని విభాగాల్లో పదోన్నతుల కోసం స్క్రూటినీ ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. అయితే, ఒక్క సోషల్ సైన్స్ విభాగానికి సంబంధించిన ఫైలును మాత్రం ఉన్నపళంగా ఆపివేయడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. లోలోపల జరుగుతున్న అవినీతి బాగోతమే దీనికి కారణమని వినిపిస్తుంది. స్వలాభం కోసం ఇష్టరీతిగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఓ ముఖ్య పరిపాలనా అధికారి ఇదంతా నడిపిస్తున్నారని వర్సిటీ కోడై కూస్తోంది.ఒంటెద్దుపోకడలు పోతున్నా సదరు అధికారిపై, విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. సాక్షాత్తూ సదరు అధికారి విద్యార్హతపైనే అనుమానాలు ఉన్నాయని చెబుతున్నారు. మూడేళ్ల కోర్సు రెండేళ్లలో ఎలా చేశారో అర్థంకాక జుట్టు పీక్కుంటున్నామని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం విచారణలో ఉండగానే , సదరు అధికారి సచ్చిల్లుడి మాదిరి, పదవులు, పదోన్నతులు అనుభవించడం జరుగుతుందని పేర్కొంటున్నారు. పైపెచ్చు తానో నికార్సయిన అధికారిగా చెప్పుకుంటూ, కింది ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం విశేషం.ఇలాంటి అధికారి వల్లనే, కోర్టు పరిధిలోనున్న పదోన్నతుల ఫైల్, మల్లిపురుడు పోసుకుంటుందని ఆరోపిస్తున్నారు. ఈ అక్రమాల భాగోతంలో భాగంగా, గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్గా పనిచేసి సస్పెన్షన్కు గురైన ఓ సహ ఆచార్యుడికి (కామర్స్ విభాగం) సైతం పదోన్నతి కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అతని సస్పెన్షన్ కాలాన్ని సర్వీసుగా ఎలా పరిగణలోకి తీసుకుంటారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇదే తరహాలో రిజిస్ట్రార్గా గతంలో పనిచేసి, సస్పెన్షన్ వేటుకు గురైన మరో అధికారిపై ఇంతవరకు మెమో కూడా ఇవ్వని ఉన్నతాధికారులు, ఇప్పుడు ఆయనకు పదోన్నతి కోసం స్క్రూటినీ ఎలా నిర్వహిస్తారన్నది అంతుచిక్కడం లేదు. నిబంధనలకు వ్యతిరేకంగా వీరి సస్పెన్షన్ కాలాన్ని కూడా సర్వీసులోకి జోడిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పదోన్నతుల అక్రమాలకు బలం చేకూరుస్తున్నాయిఅక్రమాల తతంగం మొత్తం ఓ ప్రధాన పాలన అధికారి కనుసన్నల్లోనే జరుగుతోందని, ఆయన ఒంటెద్దు పోకడల వల్లే వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు ఇరకాటంలో పడుతున్నారని వర్సిటీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. యూనివర్సిటీలో విద్యార్థులకు కనీస వసతులైన హాస్టళ్లు, మరుగుదొడ్లు వంటివి కల్పించడంపై దృష్టి పెట్టలేని ఉన్నతాధికారులు, కోర్టు వివాదాల్లో ఉన్న నియామకాలకు, అర్హతలు లేనివారికి పదోన్నతులు కల్పించడం కోసం ఇంతగా ఆరాటపడటం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గవర్నర్ లేదంటే యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పేషీ ఈ వ్యవహారంపై జోక్యం చేసుకోవాలని విద్యార్థి సంఘాలు, మేధావులు కోరుతున్నారు.లేదంటే తామే గవర్నర్ ను కలిసి, న్యాయం కోరుతామని హెచ్చరిస్తున్నారు. ఆందోళనకు సిద్ధమని ప్రకటిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని, అనర్హులకు పదోన్నతులు రాకుం డా చూడాలని కోరుతున్నారు. సచ్చీలుడిగా నటిస్తూ, చాపకింద నీరులా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సదరు పరిపాలన అధికారిపై చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రెగ్యులర్ ప్రొఫెసర్ల అర్హతలపై పూర్తి విచారణ జరపాలని, కోర్టు ఆదేశాలకు లోబడి నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నారు. ఒకవేళ కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే, సదరు ప్రొఫెసర్లు రిటైర్డ్ అయితే, వాళ్ళు పొందిన సొమ్ము ఎలా రికవరీ చేస్తారని ప్రశ్నిస్తున్నారు.2014 రిక్రూట్మెంట్ అక్రమమని కోర్టులో కేసులున్నపుడు, వాళ్ళ ఎంపికనే చెల్లదని వాదిస్తున్నప్పుడు, అర్ధరాత్రి జాబ్‌లో జాయిన్ అయిన ఉద్యోగు లకు, ఇంకా పదోన్నతి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అంటున్నారు. ఇకనైనా వీసీ యాదగిరి రావు ఆలోచించి, వర్సిటీ పరువు గంగలో కలవకుండా చూడాలని విన్నవిస్తున్నారు. యూనివర్సిటీకి నష్టం చేకూర్చవద్దని కోరుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఉన్నత విద్యామండలి, వీసీ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి వద్దనే ప్రస్తుతం విద్య శాఖ ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఏదైనా తేడా జరిగితే, అధికారులంతా జైలు ఊచలు లెక్కించక తప్పదని, దీన్ని వర్సిటీ అధికారులు గుర్తించాలని హెచ్చరిస్తున్నారు. మరి ఉన్నతాధికా రులు ఏం చేస్తారో చూడాలి.

# ఆర్జేడీలోకి తిరిగి రావడం కంటే మరణాన్నే ఎంచుకుంటా: తేజ్ ప్రతాప్ యాదవ్



పాట్నా: బీహార్ మాజీ మంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్జేడీలోకి తిరిగి రావడం కంటే మరణాన్నే ఎంచుకుంటానని అన్నారు. పార్టీతో పాటు కుటుంబం నుంచి బహిష్కరణకు గురైన తేజ్ ప్రతాప్ యాదవ్ జనశక్తి జనతా దళ్ పార్టీని స్థాపించారు. 2015లో తొలిసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన మహువా స్థానం నుంచి ఆయన పోటీ చేస్తున్నారు.కాగా, శుక్రవారం పీటీఐకి తేజ్ ప్రతాప్ యాదవ్ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆర్జేడీకి తిరిగి వెళ్తారా? అన్న ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానమిచ్చారు. 'ఆ పార్టీకి తిరిగి రావడం కంటే నేను మరణాన్ని ఎంచుకుంటా. అధికారం చేపట్టాలన్న ఆకలి నాకు లేదు. నైతిక సూత్రాలు, ఆత్మగౌరవం నాకు అత్యున్నతమైనవి' అని అన్నారు.మరోవైపు తమ్ముడు తేజస్వి యాదవ్‌ను ఇండియా బ్లాక్ సీఎం అభ్యర్థిగా పేర్కొనడంపై తేజ్ ప్రతాప్ యాదవ్ స్పందించారు. అధికార పీఠం దక్కించుకునేందుకు ప్రజల ఆశీర్వాదం అవసరమని అన్నారు. 'ప్రజల కోసం పనిచేయడమే నాకు అతి పెద్ద విషయం. నేను హృదయపూర్వకంగా అలా చేస్తా. ప్రజలు నన్ను ప్రేమిస్తారు, విశ్వసిస్తారు' అని అన్నారు.

# రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ

మహబూబ్ నగర్, అక్టోబరు 25, రైతన్నలపై దెబ్బ మీద దెబ్బ పడింది. ఆరుగాలం కష్టించి పండించుకున్న పంటను ఆరబోసుకుందామంటే వరుణుడు ఆగ్రయించాడు. వాతావరణ మార్పుల వల్ల కురిసిన వర్షాలకు రోడ్లపై ఆర పోసుకున్న ధాన్యం తడిసి ముద్దయింది. కోత కోయని వరి పంట నేలవైపులు చూస్తోంది. పెట్టుబడి పెట్టి, నిత్యం పంటనే జీవనాధారంగా భావించిన రైతన్నకు నష్టమే ఏర్పడింది. వచ్చిన దిగుబడులను ఆరబోసుకొని అమ్ముకుందామంటే వర్షం దెబ్బ కొట్టింది.ఆరబోసుకున్న దాని వర్షం నీటితో తడిసిపోయి మొలకెత్తగా, కోతుకో లేని వరి పంటలు వర్షం దాటికి నేల చూపులు చూస్తున్నాయి. వర్షం ప్రభావంగా జిల్లా వ్యాప్తంగా దీపావళి రోజు కురిసిన వర్షాలకు అంతటా పండుగ సంబరాలు జరుపుకుంటుంటే, అన్నదాతలు మాత్రం లబో దిబో అంటున్నారు. కాపాడుకున్న వరి ధాన్యాన్ని ఆరబోసుకొని అమ్ముకుందామంటే అకాల వర్షాలు తమను నిండా ముంచాయని రైతులు వాపోతున్నారు. కోత కోసిన వరి ధాన్యాన్ని రోడ్ల కి ఇరువైపులా ఆరబెట్టినప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాలు కర్షకులను కంట నీరు పెట్టించాయి.అక్టోబర్ మాసంలో కోత కోసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టుకుని ధాన్యపు కొనుగోలు కేంద్రాలకు సిద్ధమవుతున్న రైతాంగం పట్ల ప్రభుత్వానికి ఎంత మాత్రం పట్టింపు లేదని రైతుల ఆరోపిస్తున్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించినట్లయితే వచ్చిన దిగుబడులకు అందే పైకం సరిపోతుందని ఆలోచనలో రైతులు ఉన్నారు. కానీ సర్కారు ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు రెడీ అవుతున్న తరుణంలోనే అకాల వర్షాలు రైతులు ఆర్థికంగా ఇబ్బంది పెట్టి స్థితికి తీసుకొచ్చాయి. చాలా చోట్ల వరి పంటను కోయలేని పరిస్థితి ఏర్పడింది. ఇటు కోసిన వరి పంటను వానలు తడిసి ముద్ద చేయగా, కోయని పంటపై కురిసిన వర్షాలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. అధికారుల నిర్లక్ష్యమో, పాలకుల లక్ష్యము కాని రైతులు మాత్రం నిండా మనుగుతున్నారు.

# జూబ్లీహిల్స్‌లో వీళ్లకా మీరు ఓట్లు వేయాల్సింది : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ : కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ర్యాలీలో వ్యభిచార గృహం నడిపించి అరెస్టైన అఖిల్ యాదవ్ అనే వ్యక్తి పాల్గొన్నాడని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. కత్తులు, కటారులు పట్టుకొని డ్యాన్సులు చేస్తూ పోతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వీళ్ళక మీరు ఓట్లు వేయాల్సింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.డగా నిలిచారు. మాగంటి సునీత భర్తను గుర్తు చేసుకొని ఏడిస్తే అవహేళన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావుకు మానవత్వం లేదు. గత రెండు ఏండ్లలో గురుకులాల్లో 110 మంది విద్యార్థులు చనిపోయారు.



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పాలనను గాలికి వదిలేసి మంత్రులు కందిరీగల్లాగ తిరుగుతున్నారు. పొన్నం ప్రభాకర్ స్వంత నియోజకవర్గం హుస్నాబాద్‌లో శ్రీవర్షిత చనిపోతే ఎందుకు అక్కడికి వెళ్ళలేదు అని ఆర్ఎస్పీ నిలదీశారు.మంత్రి సీతక్క శాఖ పరిధిలో ఉన్న సైదాబాద్ జువైనల్ హోంలో 10 మంది పిల్లలపై అక్కడి ప్రిన్సిపాల్ లైంగిక దాడి చేశాడు. మంత్రి సీతక్క సంఘటన స్థలానికి వెళ్లలేదు, వీళ్లను పరమార్శించలేదు. కానీ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్ల కోసం బోరబండ, షేక్ పేట్ ప్రాంతాల్లో తిరుగుతుంది. ఈ ప్రభుత్వంలో పిల్లలకు అన్యాయం జరిగి ఎటుపోయినా పర్వాలేదు, ఓట్లు మాత్రమే కావాలి అన్నట్లు వ్యవహరిస్తున్నారు అని ఆర్ఎస్పీ మండిపడ్డారు.అసదుద్దీన్, అక్బరుద్దీన్ బ్రదర్స్ మేము మైనారిటీ వాయిస్ అంటారు. ముస్లిం మైనారిటీ ఐఏఎస్ ఆఫీసర్ రిజ్వీ మీద రేవంత్ రెడ్డి, జూపల్లి కృష్ణారెడ్డి నింద మోపుతుంటే నోరు తెరిచి మాట్లాడటం లేదు. జూపల్లి కృష్ణారావు, రిజ్వీ మీద యాక్షన్ తీసుకోవాలని చీఫ్ సెక్రటరీకి లేఖ రాశాడు. ఈ ఓవైసీ బ్రదర్స్ ఏమో దీని మీద నోరు మెదపకుండా పోయి రేవంత్ రెడ్డితో చెట్టపట్టాలు వేసుకొని తిరుగుతున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఐఆర్‌సీటీసీ సేవల్లో మరోసారి అంతరాయం.. వారంలో రెండోసారి

ప్రముఖ రైల్వే టికెట్ల ప్లాట్‌ఫామ్ ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ మరోసారి డౌన్ అయ్యింది. శనివారం ఉదయం 10 గంటలకు తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తింది. టికెట్ బుకింగ్ విండో ఓపెన్ అయిన వెంటనే వెబ్‌సైట్ యాక్సెస్ ఆగిపోయింది. యాప్ సేవల్లో కూడా అంతరాయం నెలకొంది. దీనికారణంగా ఛట్ పూజ వేళ సొంతూళ్లకు వెళ్లాలనుకునే ప్రయాణికులు టికెట్లు బుక్‌చేసుకోలేకపోయారు.డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఉదయం 10 గంటల తర్వాత వెబ్‌సైట్, యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఈ కారణంగా లక్షలాది మంది ప్రయాణికులు రైలు టికెట్స్ బుక్ చేసుకోలేకపోయారు. పండగల వేళ ఈ అంతరాయం ఏర్పడటంతో ప్రయాణీకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఐఆర్‌సీటీసీ డౌన్ అయ్యిందంటూ సోషల్ మీడియా వేదికగా వరుస పోస్టులు పెడుతున్నారు. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, యాప్‌లో ఎర్రర్ వస్తోందని పేర్కొంటున్నారు. బుకింగ్ పోర్టల్‌కి వెళ్లగానే.. ఎర్రర్ వస్తోందని, సైట్ ప్రస్తుతం అందుబాటులో లేదని, తర్వాత ప్రయత్నించండి వంటి మెసేజ్‌లు వస్తున్నట్లు తెలిపారు.కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఇదేమీ మొదటిసారి కాదు. ఇటీవలే కాలంలో తరచూ ఇలాంటి సమస్యలే తలెత్తుతున్నాయి. పండుగ సీజన్‌లో వెబ్‌సైట్, యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడటం వారం రోజుల్లో ఇది రెండోసారి. దీపావళి ముందు అంటే అక్టోబర్ 17న కూడా ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడిన విషయం తెలిసిందే.

# తాడోపేడోకు సిద్ధమైన చిన్ని



విజయవాడ, అక్టోబరు 25, విజయవాడ పార్లమెంటు సభ్యుడికి, తిరువూరు నియోజకవర్గం టీడీపీ నేతకు అసలు ఎప్పుడూ వివాదాలే నడుస్తున్నాయి. గతంలోనూ విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని, అప్పటి టీడీపీ ఇన్ ఛార్జి దేవదత్ కు మధ్య పొసగలేదు. ఇప్పుడు కూడా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ కు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదం పీక్స్ కు చేరుకున్నాయి. ఇద్దరూ తొలిసారిగా చట్ట సభల్లో అడుగుపెట్టిన వారే. కొలికపూడి శ్రీనివాస్ అమరావతి ఉద్యమంలో రైతుల పక్షాన నిలబడి ఒక పథకం ప్రకారం సామాజికవర్గం నేతగా పాపులర్ అయి తిరువూరు టిక్కెట్ దక్కించుకున్నారు. అలాగే కేశినేని చిన్ని కూడాతన సోదరుడు కేశినేని నానితో విభేదించి టీడీపీలో కీలకంగా మారి విజయవాడ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకున్నారు.అయితే గత కొన్నాళ్ల నుంచి తిరువూరులో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యేగా వార్ నడుస్తుంది. ఏ రేంజ్ లో అంటే వేర్వేరు కార్యక్రమాలను ఎవరికి వారే నిర్వహిస్తున్నారు. అయితే కొలికపూడి వరసగా తిరువూరులో వివాదాల్లో చిక్కుకోవడంతో పార్టీ నాయకత్వం అక్కడి బాధ్యతలను చక్కబెట్టే పనిని కేశినేని చిన్నికి అప్పగించింది. అప్పటి నుంచి కొలికపూడి శ్రీనివాస్ నియోజకవర్గంలో నామమాత్రంగానే మారారు. నామినేటెడ్ పదవుల నుంచి, పార్టీ పదవుల వరకూ కేశినేని చిన్ని చెప్పిన వారికే దక్కుతున్నాయి. ఇది కొలికపూడి శ్రీనివాస్ ఆగ్రహానికి కారణమయింది. అయితే నిన్న ఇద్దరూ వేర్వేరు కార్యక్రమాలకు తిరువూరులో నిర్వహించడంతో మరింత వివాదానికి దారితీసింది కొలికపూడి శ్రీనివాస్ ఏకంగా కేశినేని చిన్నిపై సంచలన ఆరోపణలు చేశారు. గత ఎన్నికల సమయంలో కేశినేని చిన్ని తన నుంచి ఐదు కోట్లు డిమాండ్ చేశారని, సీటు కావాలంటే కోట్లు ఇవ్వాల్సిందేనని షరతు పెట్టారని సోషల్ మీడియా వేదికగా కొలికపూడి శ్రీనివాస్ ఆరోపించారు. తాను ఐదుకోట్ల రూపాయలను దశల వారీగా చిన్నికి అందించినట్లు వాట్సాప్ లో బ్యాంక్ స్టేట్ మెంట్ ను కూడా బయటపెట్టారు. తాను ఎవరెవరెవరికి ఎంత ఇచ్చారో కూడా క్లియర్ గా కొలికపూడి శ్రీనివాస్ చెప్పడంతో వివాదం రచ్చ కెక్కినట్లయింది. తెలుగుదేశం పార్టీలో ఇది హాట్ టాపిక్ గా మారింది. గతంలోనే కొలికపూడి శ్రీనివాస్ అనేక వివాదాల్లో చిక్కుకున్నప్పుడు సాక్షాత్తూ చంద్రబాబు పిలిచి మందలించారన్న వార్తలొచ్చారు... కొలికపూడికి అంత ఆర్థికస్థోమత లేదని, కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కేశినేని చిన్ని అంటున్నారు. కొలికపూడి శ్రీనివాస్ పై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన తిరువూరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేతలు ఆయనపై హైకమాండ్ కు ఫిర్యాదు చేశారు. క్రమశిక్షణ సంఘం ఎదుటకు కూడా కొలికపూడి శ్రీనివాస్ హాజరై వివరణ ఇచ్చారు. ఇక వివాదానికి ఫుల్ స్టాప్ పడిందనుక ంటున్న తరుణంలో తాజాగా జరిగిన రచ్చ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా తయారయింది. దీంతో పార్టీ నాయకత్వం నేడు పార్టీ కేంద్ర కార్యాలయానికి రావాలని కొలికపూడి శ్రీనివాస్ ను ఆదేశించింది. అయితే చంద్రబాబు ఆదేశాలతో పల్లా శ్రీనివాసరావు పార్టీ కార్యాలయానికి రావద్దని తెలిపారు. చంద్రబాబు విదేశీ పర్యటన వచ్చిన తర్వాత ఈ పంచాయతీపై స్వయంగా చంద్ర బాబు దృష్టి పెట్టనున్నారు. మొత్తం మీద తేలేదేందంటే కొలికపూడి తాడోపేడో తేల్చుకోవడానికే సిద్ధమయినట్లు కనిపిస్తుంది.

# బాలయ్య ఒంటరి



అనంతపురం, అక్టోబరు 25,నందమూరి బాలకృష్ణ కేవలం సినీ హీరో మాత్రమే కాదు. సాక్షాత్తూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ తనయుడు. హిందూపురం శాసనసభ్యుడు. మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణకు టీడీపీ నేతలు అండగా నిలవడం లేదా? అంటే లేదనే అంటున్నారు. అందులోనూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు నందమూరి బాలకృష్ణ వియ్యంకుడు. అలాగే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కు పిల్లనిచ్చిన మామ. ఇన్ని ట్యాగులున్న బాలయ్యకు అండగా నిలబడేందుకు టీడీపీలో ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడంపై నందమూరి బాలకృష్ణ అభిమానుల్లో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. టీడీపీలోనూ అదే చర్చ నడుస్తుంది. కారణమయ్యాయటఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో... ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నందమూరి బాలకృష్ణ అప్పట్లో రాజకీయాల్లో కలకలం రేపాయి. జగన్ ను సైకోగాడంటూ.. చిరంజీవిపైన వ్యాఖ్యానించడంతో కూటమి పార్టీల్లోనే ఇబ్బందులు వచ్చే అవకాశముందని భావించి చంద్రబాబు అలెర్ట్ అయ్యారు. హైదరాబాద్ లో ఆరోగ్యం బాగాలేక నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్ వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ చేత అసెంబ్లీలో తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించి కొంత నష్ట నివారణ చర్యలు చేపట్టారు. అప్పుడు కూడా నందమూరి బాలకృష్ణకు అండగా నిలుస్తూ ఎవరూ మాట్లాడలేదు. ఒక్క సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాత్రమే బాలకృష్ణకు అండగా నిలిచారు... తాజాగా నందమూరి బాలకృష్ణపై వైసీపీ అధినేత జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి బాలకృష్ణ తాగి వచ్చాడంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు బాలయ్య ఫాన్స్ ను ఆగ్రహానికి గురి చేశాయి. కల్తీ మద్యం పైన, ఇతర విషయాలపై జగన్ మాట్లాడిన వాటికి మాత్రం మంత్రులు, టీడీపీ నేతలు రియాక్ట్ అయ్యారు కానీ, బాలకృష్ణ వ్యవహారంలో మాత్రం ఎవరూ వేలు పెట్టే సాహసం చేయలేదు. నందమూరి బాలకృష్ణపై అంతటి తీవ్రస్థాయిలో కామెంట్స్ చేస్తే ఎందుకు టీడీపీ నేతలు అండగా నిలబడలేదన్నది బాలకృష్ణ ఫ్యాన్స్ మాత్రం వర్రీ అవుతున్నారు. నందమూరి బాలకృష్ణ పార్టీ కోసం ఇంత కష్టపడుతున్నప్పటికీ ఆయనను విమర్శించినా ఏ ఒక్కరూ రియాక్ట్ కాకపోవడం వెనక బలమైన కారణం ఉండి ఉంటుందంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత మాత్రమే దీనిపై క్లారిటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.బాలకృష్ణ గురించి చెప్పనవసరం లేదు. ఆయన తన మనసులో ఉన్న మాటనే చెబుతారు. ఏది ఉంచుకోరు కూడా. మొన్నటికి మొన్న జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీలోనే ఉతికి ఆరేశారు. వాడు సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకొని మాట్లాడారు. సినీ పరిశ్రమను అగౌరవపరిచారు అంటూ చెప్పే క్రమంలో చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో.. జగన్మోహన్ రెడ్డి పై బాలకృష్ణ కామెంట్స్ పక్కకు వెళ్లిపోయాయి. అయితే బాలకృష్ణను మాత్రం జగన్మోహన్ రెడ్డి మరిచిపోలేకపోతున్నారు. తనను సైకో గాడు అంటూ చాలా తేలిగ్గా తీసుకోవడాన్ని తట్టుకోలేకపోతున్నారు. జగన్ ఇటీవల ప్రెస్ మీట్ లో అది స్పష్టంగా తెలుస్తోంది. బాలకృష్ణ అసెంబ్లీకి తాగి వచ్చాడు అంటూ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా బాలకృష్ణపై ఏ రేంజ్ లో ఆయనకు కోపం ఉందో అర్థం అవుతుంది.జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణకు పెద్ద అభిమాని అని అంతా చెబుతారు. రాజకీయాల్లోకి రాక మునుపు బాలకృష్ణ అభిమాన సంఘం ప్రతినిధిగా ఉండేవారని ఒక ప్రచారం ఉంది. పైగా బాలకృష్ణ విషయంలో రాజశేఖర్ రెడ్డి సాయం చేశారని.. జగన్మోహన్ రెడ్డికి సాఫ్ట్ కార్నర్ ఉందని వైసీపీ నేతలు తరచూ చెబుతుంటారు. కానీ మొన్నటి అసెంబ్లీ ఎపిసోడ్లో బాలకృష్ణ సినిమాల్లో విలన్లపై డైలాగ్ కొట్టినట్టే.. జగన్మోహన్ రెడ్డిని ఇచ్చి పడేశారు. ఎవడు ఆ సైకో గాడా అంటూ తేలిగ్గా మాట్లాడారు. సినీ పరిశ్రమ పెద్దలు నాటి సీఎం జగన్ ను తనను రమ్మన్నారని.. కానీ తాను వెళ్లలేదని.. ఆ సైకో గాడిని కలిసేందుకు తనకు ఇష్టం లేదని తేల్చి చెప్పినట్లు చెప్పారు బాలకృష్ణ. ఎవరో వెళితే జగన్ తగ్గారన్నది తప్పు అని.. అందులో ఎంత మాత్రం నిజం లేదని తేల్చి చెప్పారు. దీంతో మెగాస్టార్ చిరంజీవి పై బాలకృష్ణ ఏదేదో అన్నారని సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. చిరంజీవి స్పందించడంతో అదే హైలెట్ అయింది.అయితే అదే రోజు శాసనసభకు బాలకృష్ణ మందు తాగి వచ్చారని తాజాగా ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి. మద్యం తాగి వచ్చిన వ్యక్తికి శాసనసభలో అనుమతిస్తారా? అంటూ విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. దీంతో బాలకృష్ణ వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డి హర్ట్ అయినట్లు తెలుస్తోంది. వాస్తవానికి బాలకృష్ణ ఎపిసోడ్ లో చిరంజీవి ద్వారా పొలిటికల్ మైలేజీ పొందాలని వైసీపీ భావించింది. కానీ ఆ ప్రయత్నాలు పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇటీవల కందుకూరు నియోజకవర్గంలో జరిగిన హత్యను సైతం అలానే వినియోగించుకోవాలని చూశారు. కమ్మ, కాపు కులాల మధ్య.. నేతల మధ్య.. వ్యక్తుల మధ్య ఏ చిన్నపాటి పరిణామాలు జరిగిన తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది జగన్ మాటల్లో సైతం అర్థమవుతోంది. కమ్మ సామాజిక వర్గం పై ఆశలు వదులుకున్న జగన్ ఇప్పుడు కాపుల విషయంలో మాత్రం జాగ్రత్త పడుతున్నారు. అందుకే మరోసారి బాలకృష్ణ ఎపిసోడ్ను గుర్తుచేసి చిరంజీవి అభిమానులను, కాపు సామాజిక వర్గం అభిమానాన్ని పొందాలని ప్రయత్నిస్తున్నారు. అయితే జగన్ చేసిన వ్యాఖ్యలపై బాలకృష్ణ ఎలా స్పందిస్తారో చూడాలి.

# ఈశాన్య రాష్ట్రాల్లోని బస్సులతో ప్రైవేట్ వ్యాపారం

కర్నూలు, అక్టోబరు 25, తెలుగు రాష్ట్రాల్లో అనేక ట్రావెల్స్ బస్సులు ఎన్ఎల్, డిడి, పివై, ఏఆర్ నంబర్ ప్లేట్లతో తిరుగుతుండటం చాలా మంది చూసే ఉంటారు. ఆ రాష్ట్రాల బస్సులు ఇక్కడెందుకు ఉన్నాయనే డౌట్ వస్తుంది. పన్నులు ఎగ్గొట్టడానికి, కఠిన నిబంధనల నుంచి తప్పించుకోవడానికి చాలా ట్రావెల్స్ కంపెనీలు.. బస్సులను ఆయా రాష్ట్రాల్లో రిజిస్టర్ చేయిస్తున్నాయి. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తక్కువ పన్నులు, రాయితీలు ఉండటంతో అక్కడే రిజిస్ట్రేషన్ చేయించి.. మన దగ్గర తిప్పుతున్నారు. దీనివల్ల రాష్ట్రాల పన్ను ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా, ఫిట్‌నెస్ లేని బస్సులతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లోని ట్రావెల్స్ బస్సులకు ఎక్కువగా ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు ఉండటం ఎప్పుడైనా గమనించారా? ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లే ప్రైవేటు ట్రావెల్స్.. ఇలాంటి బస్సులు ఎక్కువగా ఉపయోగిస్తాయి. అంతేకాకుండా పాత బస్సులను ఇలాంటి రాష్ట్రాల్లో టూరిస్ట్ బస్సుల్లా రిజిస్టర్ చేయించి.. తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతున్నారు. తాజాగా కర్నూలులో ప్రమాదానికి గురైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును కూడా డామన్ డయ్యూలో రిజిస్టర్ అయింది. సీటింగ్ పర్మిషన్ తీసుకుని స్లీపర్‌గా మార్చారు. రవాణా పన్నులు తప్పించుకోవడంతో పాటు పలు కారణాల వల్ల ట్రావెల్స్ కంపెనీలు ఇలా చేస్తున్నాయి.ఈశాన్య రాష్ట్రాల్లో రవాణా పన్ను మినహాయింపు ఉంటుంది. అందుకే తక్కువ పన్నులు ఉంటాయి. కేంద్రపాలిత ప్రాంతాలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల్లో పన్నుల్లో ఇలా రాయితీలు ఇస్తారు. పర్మిట్ ఛార్జీలు కూడా తక్కువగా ఉంటాయి. ఆర్థిక కార్యకలాపాలు, వాణిజ్యం, పెట్టుబడులను ప్రోత్సహించడానికి రాయితీలను ప్రభుత్వం ఒక సాధనంగా ఉపయోగించుకుంటోంది. దాన్ని ప్రైవేటు ట్రావెల్స్ కంపెనీలు సొమ్ము చేసుకుంటాయి. అందుకే ఇలాంటి రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయిస్తాయి.తాజాగా ప్రమాదానికి గురైన బస్సును డామన్ డయ్యూలో రిజిస్టర్ చేశారు. అక్కడ ఒక్కసీటుకు కేవలం రూ.450 పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అదే తెలుగు రాష్ట్రాల్లో రూ. 4500 చెల్లించాలి. అదే స్లీపర్ బస్సు అయితే రూ.12000 పన్ను కట్టాల్సి ఉంటుంది. అలా మొత్తంగా రిజిస్ట్రేషన్‌కు రూ. లక్షలు కట్టాల్సివస్తుంది.ట్రక్కులకు ఆల్ ఇండియా పర్మిట్ ఉన్నట్లే.. భారత్ ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ అనేది కూడా ఉంటుంది. ఆ పర్మిట్ ఉన్న వాహనాలు దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా తిరగొచ్చు. అందుకే ట్రావెల్స్ కంపెనీలు అయా రాష్ట్రాల్లో రిజిస్టర్ చేసిన బస్సులను.. ఏపీ-తెలంగాణ, తెలంగాణ- కర్ణాటక వంటి అంతరాష్ట్ర రూట్లలో తిప్పుతాయి. నాగాలాండ్, సిక్కింలో రిజిస్టర్ అయిన కారణంగా.. తమ బస్సుకు ఆల్ ఇండియా పర్మిట్ ఉందని చూపిస్తారు.కొన్ని ట్రావెల్స్ కంపెనీలు తప్పుడు పత్రాలు సమర్పించి.. నాగాలాండ్ లేదా పుదుచ్చేరి వంటి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో బస్సులను రిజిస్టర్ చేయిస్తాయి. అలాంటి ప్రాంతాల్లో ఆర్టీఓ అధికారులు కూడా కొన్ని సందర్భాల్లో కమిషన్ తీసుకుని ఇలాంటి వాటికి అనుమతిస్తారని ఆరోపణలు వస్తున్నాయి.భారత్‌లో ఆర్టీఏ నిబంధనలు వివిధ రాష్ట్రాల్లో వేరుగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో వాహన నియంత్రణ, ఫిట్‌నెస్ చెక్, లైసెన్స్ రెన్యువల్ కఠినంగా ఉంటాయి. అందుకే ఈ రాష్ట్రాల ఆర్టీఏ నియంత్రణను తప్పించుకోవడానికి.. ఇతర రాష్ట్రాల నంబర్ ప్లేట్లు ఉన్న బస్సులు నడుపుతారు.ఇంతకుముందు ఇలాంటి కేసుల్లో జరిగిన దర్యాప్తుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నాగాలాండ్ లేదా పుదుచ్చేరి వంటి రాష్ట్రాల నంబర్ ప్లేట్లతో ఉన్న బస్సులు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారిపై రిజిస్టర్ అయి ఉంటాయి. కానీ వాటి నిజమైన ఓనర్లు మాత్రం ఏపీ, తెలంగాణలో ఉండే కంపెనీలే. లీజు పేరుతో బస్సులను తిప్పుతాయి. ఇలా జరగడం వల్ల చాలా రాష్ట్రాలు పన్ను ఆదాయాన్ని కోల్పోతున్నాయి. అంతకుమించి ఫిట్‌నెస్ లేని బస్సులను నిబంధనలు పాటించకుండా నడపడం వల్ల.. అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కొన్ని రోడ్డు ప్రమాదాల్లో బస్సు ఏ రాష్ట్రానికి చెందిందో గుర్తించడమే కష్టం అవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

# ఏపీలో హైడ్రా తరహా సంస్థ

గుంటూరు, అక్టోబరు 25,ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళగిరిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సుమారు రెండు గంటలపాటు జరిగిన ఈ చర్చల్లో.. ప్రధానంగా అనధికార నిర్మాణాల కూల్చివేతలు, జలవనరుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేసే 'హైడ్రా'( కార్యాచరణ, దాని విజయావకాశాలపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్ నగర అభివృద్ధిలో హైడ్రా తీసుకున్న నిర్ణయాత్మక చర్యలు ఒకప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. హైడ్రా ఏర్పాటు అయిన తొలినాళ్లలో.. ఐపీఎస్ రంగనాథ్ నేతృత్వంలో బడాబాబుల ఫామ్‌హౌస్‌లను కూలగొట్టి, చెరువులను, కుంటలను కాపాడిన విధానానికి మంచి ప్రజాదరణ లభించింది. ఆ సమయంలోనే పవన్ కల్యాణ్ కూడా ఏపీలోనూ హైడ్రా తరహా కఠిన వ్యవస్థ ఉండాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారుఅయితే.. ఆ తర్వాత అమీన్‌పూర్‌లో జరిగిన కూల్చివేతల సందర్భంగా.. పేదల ఇళ్లపైకి వెళ్తున్నారనే ప్రచారం జరగడంతో.. హైడ్రాకు వచ్చిన సానుకూల ఇమేజ్ కాస్త ప్రతికూలమైంది. ఈ విమర్శలతో హైడ్రా తన దూకుడును తగ్గించుకుంది. ఇటీవలి కాలంలో ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి కాపాడి.. ఫెన్సింగ్ వేయడం, బతుకమ్మ కుంటకు పూర్వస్థితి తీసుకురావడం వంటి పనులు తిరిగి మంచి పేరు తెచ్చిపెట్టాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా రంగనాథ్‌ను ఆహ్వానించి మరీ ఈ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఇది ఆంధ్రప్రదేశ్ నగర పాలనలో సరికొత్త సంస్కరణల ఆవశ్యకతను చెబుతోందిహైడ్రా సాధించిన లక్ష్యాలు, కార్యవిధానాలు, ఏపీలో నగర, పట్టణ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి హైడ్రా పద్ధతులను ఎలా ఉపయోగించుకోవచ్చనే అంశాలపై వారిద్దరూ సమగ్రంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో అనధికార నిర్మాణాలు, ప్రభుత్వ భూముల కబ్జా, ముఖ్యంగా తీర ప్రాంతాల్లోని జల వనరుల ఆక్రమణ వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సమస్యలను నిష్పక్షపాతంగా పరిష్కరించడానికి తెలంగాణ అనుభవం ఏపీకి ఉపయోగపడుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు జనసేన వర్గాలు తెలిపాయి.హైడ్రా కేవలం కూల్చివేతలకు మాత్రమే కాకుండా.. పట్టణ మౌలిక సదుపాయాల ప్రణాళిక, మెరుగైన పర్యవేక్షణ కోసం ఏర్పడిన వ్యవస్థ కావడంతో.. విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల భవిష్యత్తు అభివృద్ధికి ఈ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని పవన్ కల్యాణ్ ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా హైడ్రా లాంటి వ్యవస్థ ప్రతీ రాష్ట్రంలో ఉండాలని సగటు మానవుడు కోరుకుంటారు.

# ఆ 3 జిల్లాల్లో రియల్ బూమ్


విశాఖపట్టణం, అక్టోబరు 25,ఏపీలో పారిశ్రామిక రంగం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఈ పెట్టుబడులలో ఎక్కువ భాగం ఉత్తరాంధ్ర జిల్లాలు.. అందులోనూ విశాఖ కేంద్రంగా తరలివెళ్తున్నాయి. డేటా సెంటర్లతో పాటుగా ఐటీ సంస్థలు, టూరిజం రంగాలలోనూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంతో పాటుగా అనకాపల్లి జిల్లా, విజయనగరం జిల్లాల్లోనూ రియల్ ఎస్టేట్ పుంజుకుంటున్నట్లు రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి.పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహకాలు, తక్కువ ధరకే భూకేటాయింపులతో అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించే పనిలో పడింది. అలాగే ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. అయితే ఎక్కువ పెట్టుబడులకు, కంపెనీలకు గమ్యస్థానంగా విశాఖ నిలుస్తోంది. సాగర తీరం విశాఖపట్నంలో ఇప్పటికే పలు కంపెనీలు నెలకొల్పి ఉండటం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా విశాఖను నిర్మించే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉండటంతో ఏపీలో పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా విశాఖపట్నం నిలుస్తోంది. పలు డేటా సెంటర్లు, ఐటీ సంస్థలు, ఇన్ ఫ్రా రంగం, ఎనర్జీ కంపెనీల రానుండటంతో విశాఖలో రియల్ ఎస్టేట్ బూమ్ వస్తోంది.మరోవైపు తూర్పు తీరంలో డేటా స్టోరేజ్, టెక్నాలజీ రంగాలలో మేజర్ హబ్‌గా విశాఖపట్నం రూపాంతరం చెందుతోంది. గూగుల్ అనుబంధ సంస్థ అయిన రైడెన్ ఇన్ఫోటెక్ విశాఖలో డేటా సెంటర్ నిర్మిస్తోంది. విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతంలోని తర్లువాడ, అడవివరం, రాంబిల్లిలలో ఉన్న మూడు క్యాంపస్‌లలో ఒక గిగావాట్ డేటా సెంటర్ క్లస్టర్‌ను నిర్మించడానికి గూగుల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందం ప్రకారం గూగుల్ విశాఖ డేటా సెంటర్ కోసం రూ.87,520 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీనిని వచ్చే ఐదేళ్లలో లక్షా 33 వేల కోట్లకు పెంచనున్నారు.సిఫీ టెక్నాలజీస్ కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. సిఫీ ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు మంత్రి నారా లోకేష్ ఇటీవల శంకుస్థాపన చేశారు. మరోవైపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే.. కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని.. ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాలను విస్తరించే అవకాశాన్ని కల్పిస్తుందని భావిస్తున్నారు. భారతదేశంతో పాటు సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయిలాండ్ వంటి దేశాల మధ్య వేగవంతమైన డేటా ప్రాసెసింగ్‌కు అవకాశం ఉంటుందంటున్నారు.మరోవైపు మెటా సంస్థ కూడా తన అండర్ సీకేబుల్ ప్రాజెక్ట్ వాటర్‌వర్త్ కోసం విశాఖపట్నంను ల్యాండింగ్ సైట్‌గా ఎంచుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. విశాఖపట్నంలో 1 గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మెటా సంస్థకు గతంలో విశాఖలోని రుషికొండ ఐటీ హిల్స్‌లో ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్ కోసం దాదాపు 20 ఎకరాల భూమిని కేటాయించారు. మెటా కూడా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందు వస్తే.. ఈ ప్రాజెక్ట్ ద్వారా విశాఖకు రూ. లక్ష కోట్లు పెట్టుబడిని తీసుకువస్తుందని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్నారు.మరోవైపు ఏపీ ప్రభుత్వం అదానీ ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ పార్క్ కోసం కూడా భూమిని కేటాయించింది. ఈ ప్రాజెక్టుకు జనవరిలో పర్యావరణ అనుమతి లభించింది. దీని ద్వారా దాదాపు రూ. 20,000 కోట్ల పెట్టుబడి రావొచ్చని అంచనా.మరోవైపు ప్రముఖ ఐటీ సంస్థలు కూడా విశాఖకు క్యూ కడుతున్నాయి. టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, యాక్సెంచర్ వంటి ఐటీ సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ పుంజుకుంది. మరోవైపు విజయనగరం జిల్లాలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు కూడా వేగం పుంజుకున్నాయి. వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ పనులను పూర్తి చేయనున్నారు. అలాగే పలు టూరిజం, హోటల్స్ రాకతో విజయనగరంలోనూ రియల్ బూమ్ పెరుగుతోంది. ఇక అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, డ్రగ్ పార్కు, ఫార్మా కంపెనీలు వస్తూ ఉండటంతో అక్కడ కూడా రియల్ ఎస్టేట్ పుంజుకున్నట్లు రియాల్టీ రంగ నిపుణులు చెప్తున్నారు.మరోవైపు ఏపీకి వచ్చే పెట్టుబడులలో ఎక్కువ శాతం ఉత్తరాంధ్ర జిల్లాలకు వెళ్తూ ఉండటంతో ఆ జిల్లాల్లో రియల్ ఎస్టే?ట్ పుంజుకుంది. ఇక విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ప్రకటన తర్వాత ఇది మరింత పెరిగిందని సమాచారం.

# రోజూ రాగి జావ తీసుకుంటున్నారా, అయితే ఇది తెలుసుకోవాల్సిందే..!!



రాగి జావ. దీని ద్వారా ఎన్నో ఆరోగ్యపరమైన ప్రయోజనాలు ఉన్నాయి. అధిక బరువుకు చెక్ చెబుతుంది. కాలేయ వ్యాధులను తగ్గిస్తుంది. ప్రతీ రోజు ఉదయం సమయంలో రాగి జావ తీసుకోవటం ద్వారా శక్తిని ఇస్తుంది. మధుమేహం ఉన్నవారు కూడా రాగిజావను తాగడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయి. అయితే, ఇదే సమయంలో షుగరు పేషెంట్స్ రాగి జావ తాగే విషయంలో నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. రాగిజావ. చాలా మంది రాగిజావను రోజూ తీసుకుంటున్నారు. అయితే, షుగరు బాధితుల విషయం లో రాగి జావ పైన అనేక అపోహలు ఉన్నాయి. వీరు ఏ మోతాదులో రాగి జావ తీసుకోవటం ద్వారా ప్రయోజనం ఉంటుంది.. రాగి జావ తీసుకుంటే షుగరు పెరుగుతుందా అనే అనుమానం ఉంది. దీనికి నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. సాధారణంగా, రాగి జావ రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచదు. నిజానికి, ఇతర శుద్ధి చేసిన ధాన్యాలతో పోలిస్తే డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా మంచి పానీయంగా చెబుతున్నారు. రాగి జావలోని గ్లూకోజ్ రక్తంలోకి చాలా నెమ్మదిగా, క్రమంగా విడుదలవుతుందని వివరిస్తున్నారు. రాగులలో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ ఆహారం జీర్ణం అయ్యే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీనివల్ల గ్లూకోజ్ శోషణ కూడా నెమ్మదిగా జరిగి, రక్తంలో చక్కెర స్థాయిలు ఆకస్మికంగా పెరగకుండా నియంత్రణలో ఉంటాయి. ఇక, రాగులలో ఉండే పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు జీర్ణ క్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అయితే.. షుగరు బాధితులు జావ తయారీలో చక్కెర, బెల్లం, తేనె లేదా ఇతర కృత్రిమ స్వీటెనర్లను అస్సలు వాడకూడదు.రాగి జావలో ఉప్పు, మజ్జిగ లేదా పెరుగు కలిపి తీసుకోవడం ఉత్తమం. పెరుగు లేక మజ్జిగలో ఉండే ప్రోటీన్ మరియు కొవ్వు జావ యొక్క గ్లైసెమిక్ ప్రభావాన్ని మరింత తగ్గిస్తుంది. ఉదయం అల్పాహారంలో ఒక కప్పు అంటి సుమారు 150-200 మి.లీ మాత్రమే తీసుకోవాలి. ఎక్కువ మోతాదులో తీసుకుంటే కార్బోహైడ్రేట్ శాతం ఎక్కువై షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం అవకాశం ఉంటుంది. రాగి జావతో పాటు లేదా దానిలో సన్నగా తరిగిన ఉల్లిపాయలు, కొత్తిమీర, వంటివి కలపడం మంచిది. రాగుల్లో కూడా కార్బోహైడ్రేట్లు ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి రోజుకు ఒక గ్లాసు చొప్పున తీసుకుంటే సరిపోతుంది. రాగి జావ డయాబెటిస్ ఉన్నవారికి దివ్య ఔషధం వలె పనిచేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

# ఉసిరి మంచిదే కానీ వీరు అసలే తినొద్దు.. జాగ్రత్త!



శీతాకాలం వచ్చిందంటే మార్కెట్లో ఉసిరికాయలు అందుబాటులో ఉంటాయి. భారతదేశంలో మంచి ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే కాయలలో ఉసిరికాయలు ఒకటి. ఆయుర్వేదంలో దీనిని బాగా ఉపయోగిస్తారు. అటువంటి ఉసిరికాయలు కొంతమందికి మాత్రం దుష్ప్రభావాలను కలిగిస్తాయి. అటువంటివారు ఉసిరికాయలను తినకుండా ఉంటేనే మంచిది. ఎవరు ఉసిరికాయలను తినకూడదు? ఎటువంటి ఆరోగ్య పరిస్థితులలో ఉసిరికాయలను తినకూడదు? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. వీరు ఉసిరిని తినొద్దు తక్కువ రక్త చక్కెర స్థాయిలు ఉన్నవారు ఉసిరికాయలను తినకూడదు. డయాబెటిస్ తో బాధపడేవారు ఉసిరికాయలను తినొచ్చు కానీ హైపోగ్లైసీమియా ప్రమాదం ఉన్నవారు ఉసిరికాయలను తినకుండా ఉంటేనే మంచిది. రక్తస్రావ సమస్యలు ఉన్నవారు కూడా ఉసిరి విషయంలో జాగ్రత్తగా ఉండాలి . ఉసిరిలో ఉండే యాంటీ ప్లేట్లెట్ లక్షణాల వల్ల ఇది రక్తస్రావ ప్రమాదాన్ని పెంచుతుంది. వీరు ఉసిరిని తింటే ఈ ఇబ్బందులు ఉసిరిలో ఆమ్ల స్వభావం మరియు అధిక విటమిన్ సి కంటెంట్ ఉంటుంది. ఇది కొన్నిసార్లు జీర్ణ సంబంధమైన సమస్యలకు కారణమవుతుంది. కనుక సున్నితమైన కడుపు ఉన్నవారు, జీర్ణ సంబంధమైన సమస్యలను ఎదుర్కొనే వారు ఉసిరిని తినకుండా ఉంటేనే మంచిది. ఒకవేళ అటువంటి వారు ఉసిరిని తింటే కడుపు ఉబ్బరం, విరోచనాలు వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ంటలవతీబితిబవఎవనిబి ఈ మందులు వాడేవారు ఉసిరిని తినొద్దు ఉసిరిలో సహజంగా రక్తాన్ని పలుచబరిచే గుణం ఉంటుంది. ఇది హృదయ సంబంధమైన ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ఆస్పిరిన్, క్లోపిడోగ్రెల్, వార్ఫరిన్ వంటి టాబ్లెట్లను ఉపయోగించేవారు ఉసిరిని తినకుండా ఉంటేనే మంచిది. ఈ టాబ్లెట్లను ఉపయోగించేవారు ఉసిరిని తింటే ఇది రక్తం గడ్డకట్టే సమయాన్ని పొడిగించవచ్చు. వీరిలో రక్తస్రావ సమస్య పెరుగుతుంది. మూత్ర పిండాల వ్యాధులు, అలెర్జీలు ఉన్నవారు ఉసిరి తినొద్దు ఇక యాంటీబయాటిక్ మందులు తీసుకుంటున్న వారు కూడా ఉసిరిని తినాలా వద్దా అనేది వైద్యుడిని సంప్రదిస్తే మంచిది. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇది శరీరంలో ఆక్సలేట్ గా మారుతుంది. ఇది మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడడానికి కారణమవుతుంది. కనుక మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ఉసిరిని తినకుండా ఉంటేనే మంచిది. ఇక కొంతమంది ఉసిరిని తింటే అలర్జీలు వచ్చేవారు దీనిని తినకుండా ఉంటేనే మంచిది.



# రాత్రి పూట ఈ ఆహారాలు అస్సలు తినకూడదు..! వేటిని తింటే మంచిది..?

ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్యత ఆహారం చాలా అవసరం. మారుతున్న జీవన శైలిలో ఆహార అలవాట్లలోనూ మార్పులు వచ్చాయి. సమయానికి తీసుకోవాల్సినది తీసుకోని కారణంగా అనేక సమస్యలు వస్తున్నాయి. ప్రధానంగా రాత్రి సమయంలో తీసుకోవాల్సిన ఆహారం లో చాలా జాగ్రత్తలు అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. 40 ఏళ్లు దాటిన వారు మరింతగా రాత్రి పూట ఆహారం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. దీంతో.. అసలు రాత్రి సమయంలో ఏ ఆహారం తీసుకోవాలి... వేటికి దూరంగా ఉండాలనే సందేహాలపైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. కొందరు రాత్రి పూట తినకూడని ఆహారాలను కూడా తింటుంటారు. ఇలా చేస్తే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. కొన్ని ఆహారాలను రాత్రి పూట ఎట్టి పరిస్థితిలోనూ తీసుకోకూడదు. రాత్రి పూట తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలనే తినాల్సి ఉంటుంది. ఇక పిండి పదార్థాలు ఉండే ఆహారాలను వీలైనంత వరకు మధ్యాహ్నం పూటే ఎక్కువగా తినాలి. పిండి పదార్థాలు ఉండే ఆహారాలను రాత్రి పూట అధికంగా



తింటే పొట్టలో అసౌకర్యం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. డయాబెటిస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రోటీన్లు ఉండే ఆహారాలను కూడా రాత్రి పూట తక్కువగా తినాలి. చాలా మంది రాత్రి పూట మాంసం అధిక మొత్తంలో తింటారు. ఇది శరీరానికి చేటు చేస్తుంది. మాంసాన్ని కేవలం ఉదయం ..మధ్యాహ్నం మాత్రమే అధికంగా తినాలి. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం ఏర్పడుతాయి. ఇది తెలుసుకోవాల్సిందే..!! కొవ్వు పదార్థాలను కూడా రాత్రి పూట తినకూడదు. ఆ సమయంలో వీటిని శరీరం జీర్ణం చేసుకోవడం చాలా కష్టమవుతుంది. ఇక.. రాత్రి పూట ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు, గింజలు, విత్తనాలు వంటి ఆహారాలను తినవచ్చు. చిరు ధాన్యాలతో చేసిన ఆహారాలు అయితే మంచిది. రాగులు, జొన్నలు, సజ్జలు, అరికలు, సామలు, ఊదలు, కొర్రలు వంటి చిరు ధాన్యాలను రాత్రి పూట తింటే మేలు జరుగుతుంది. రాత్రి పూట కొవ్వు తీసిన గోరు వెచ్చని పాలలో కాస్త తేనె కలిపి తాగితే మంచిది. ంటలవతీబితిబవఎవనిబి అలాగే అల్లం రసం లేదా యాలకుల పొడిని అయినా కలిపి తాగవచ్చు. రాత్రి పూట ఆహారంలో దాల్చిన చెక్క పొడి, సోంపు గింజల పొడి, మెంతుల పొడి, యాలకుల పొడిని తీసుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. రాత్రి పూట భోజనాన్ని 7.30 లేదా 8 గంటల లోపు ముగిస్తే మంచిది. దీంతో తిండికి, నిద్రకు మధ్య విరామం ఉంటుంది. నిద్ర చక్కగా పడుతుందని ఆయుర్వేద వైద్యులు సూచనలు చేస్తున్నారు.

# ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లో వండిన అన్నం తింటున్నారా? ఇది తెలుసుకోవాల్సిందే..!!

ఇటీవల ఎక్కువమంది ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్‌లోనే అన్నం వండుతున్నారు. ఈ అలవాటు ఇప్పుడు పల్లెలకు కూడా తాకింది. ఎలక్ట్రిక్ కుక్కర్‌ను ఉపయోగించడం వల్ల సాంప్రదాయిక పద్ధతిలో వంటకు ఖర్చయ్యే సమయం, శ్రమ రెండూ తగ్గుతాయి. అయితే, ఎలక్ట్రిక్ కుక్కర్ లో వండిన ఆహారం ఆరోగ్యానికి మంచిదేనా.. నష్టం చేస్తుందా.. ఈ సందేహం అనేక మందిలో ఉంది. దీని పైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. అనుకూలతలతో పాటుగా ప్రతికూలతలు ఉన్నాయని స్పష్టం చేస్తున్నారు. ఎలక్ట్రిక్ కుక్కర్ లో అన్నం వండటం వలన కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. అదే సమయంలో ఆరోగ్య పరంగా నష్టాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లో ఎక్కువ సేపు అన్నం ఉడికించడం వల్ల కొన్ని ముఖ్యమైన పోషకాలు, విటమిన్లు (విటమిన్ ః, అ వంటి) కొంత మేర నష్టపోవచ్చు. వంటల్లో అల్యూమినియం పాత్రలు



వాడకపోవడమే మంచిది. ముఖ్యంగా ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్‌లో వండిన అన్నం తినడం వల్ల అతి చిన్న వయసులోనే కాళ్లనొప్పులు, కీళ్ల నొప్పులు, నడుం నొప్పి వస్తుందని వైద్యులు చెబుతున్నారు. లక్ట్రికల్ రైస్ కుక్కర్ పాత్ర టాక్సిన్ మెటల్‌తో తయారవుతుంది. ఇందులో అన్నం ఉడికించడం వల్ల అందులోని పోషకాలు కనుమరుగవుతాయి. నాన్ స్టిక్ కోటింగ్ ఉన్న రైస్ కుక్కర్లను అస్సలు వాడొద్దని వైద్య నిపుణులు చెడుతున్నారు. కాగా, నాన్ స్టిక్ వస్తువులను వినియోగించి వంట చేసే సమయంలో అందులోంచి ప్రమాదకరమైన కెమికల్స్ విడుదలవుతాయి. ఇవి క్యాన్సర్‌కు కారకాలుగా మారే అవకాశం ఉంది. సాధ్యమైనంత వరకు ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్లను వాడకపోవడం మంచిది. రాగి సంకటి, రాగి జావ, జొన్న రొట్టెలు, కొర్రలతో అల్పాహారం చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేయాలి. అన్నం త్వరగా వండాలనుకున్నప్పుడు ప్రెజర్ కుక్కర్‌లో వండితే ఆరోగ్యానికి మేలు. కరెంట్ ఆధారంగా ఉడికిన ఆహారం తీసుకోకపోవడమే మంచిది. ఇక.. మట్టిపాత్రలు, లేదా స్టీల్ పాత్రల్లో అన్నం ఉడికించి తీసుకోవడం మేలు. మట్టిపాత్రల్లో అన్నం ఉడికించడం వల్ల మట్టిలోని పోషకాలు ఆహారానికి మరింత రుచిని ఇస్తాయి. ప్రెజర్ కుక్కర్‌లో అన్నం ఉడికించడం వల్ల పోషకాలు ఆవిరి రూపంలో కరిగిపోకుండా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

# వయసుతో పాటు జుట్టు సమస్య.. ఒత్తైన, అందమైన జుట్టు కావాలంటే ఇలా చెయ్యండి!

పొడవైన, ఒత్తైన జుట్టు అంటే ఎవరికి మాత్రం ఇష్టం ఉండదు చెప్పండి. ప్రతి ఒక్కరు పొడవైన, ఒత్తయిన జుట్టు కావాలని కోరుకుంటారు. మనకు ఎక్కువ అందాన్ని ఇచ్చేది, చూసిన వాళ్ళను ఆకర్షించేది కూడా అందమైన ఒత్తయిన జుట్టు. అటువంటి జుట్టు విషయంలో ప్రస్తుతం చాలామంది తీవ్ర ఆందోళన పడుతున్నారు. మధ్య వయస్సులో జుట్టు సంరక్షణా మార్గాలు ముఖ్యంగా మధ్య వయసుకు వచ్చేసరికి తల మీద ఉన్న జుట్టు మొత్తం పల్చబడి పోతుందని, చూడడానికి ఎబ్బెట్టుగా కనిపిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జుట్టును సంరక్షించుకునే మార్గాల కోసం అన్వేషిస్తున్నారు. ఇక అటువంటి వారి కోసం జుట్టును సంరక్షించు కొని ఒత్తుగా పెంచుకునే కొన్ని టిప్స్ ను ఇక్కడ తెలుసుకుందాం. జుట్టు పెరగాలంటే ఇలా చెయ్యాలి చాలామందిలో మధ్య వయసులో హార్మోన్ల మార్పులు, పోషక లోపాలతో జుట్టు రాలిపోతుంది. ఒత్తుగా పెరగడం కూడా ఆగిపోతుంది. అయితే ఇటువంటి వయసులో కొన్ని సహజ చిట్కాలను పాటిస్తే జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. జుట్టు పెరుగుదల కోసం తలకు రక్త ప్రసరణను మెరుగుచేసే నూనెలను జుట్టుకు అప్లై చేయాలి. రోజ్ మేరీ పుదీనా వంటి నూనెలు, కొద్దిగా ఆముదంతో కలిపి రాస్తే జుట్టు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. కుదుళ్లను బలంగా ఉండేలా చేస్తాయి. పెరగాలంటే విటమిన్లు, ఖనిజాలు ఎంతో అవసరం. విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న ఆహారం ఆరోగ్యకరమైన జుట్టుకు కీలకంగా మారుతుంది. సాల్మన్ అక్రోట్ వంటి ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉన్న ఆహారాలు జుట్టు ఆరోగ్యానికి మద్దతుని ఇస్తాయి. విటమిన్ ఎ, సి, డి, ఈ జుట్టు బలాన్ని పెంచడంలోనూ,



జుట్టు నిగారింపును నిర్వహించడం లోనూ కీలకంగా పనిచేస్తాయి. ఇలా చేస్తే కూడా ఒత్తుగా, ఆరోగ్యంగా జుట్టు జుట్టు ఆరోగ్యం కోసం అలోవెరా ఎంతో బాగా పనిచేస్తుంది. ఇది కుదుళ్ళను బలోపేతం చేస్తుంది. జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. అలోవెరా జెల్ ను నేరుగా తలకు రాసి ఓ గంట పాటు ఉంచి ఆ తర్వాత కడుక్కుంటే జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇక జుట్టు ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా తాకు మసాజ్ చేసుకోవడం మంచిది. సహజ పద్ధతులతో జుట్టు ఆరోగ్యం.. ట్రై చెయ్యండి తలకు మసాజ్ చేసుకోవడం ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు, కుదుళ్లను ప్రేరేపించడానికి, ఒత్తిడిని నివారించడానికి దోహదం చేస్తుంది.దినచర్యలో భాగంగా చేసుకుంటే మధ్య వయసులో కూడా ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదల సాధ్యమవుతుంది.



# సినిమా



## హీరోయిన్ గా బిగ్ బాస్ బ్యూటీ కొత్త మూవీ!




అదృష్టం ఎప్పుడు ఏ రూపంలో తలుపు తడుతుందో కష్టం. అయితే ఆ అదృష్టం పట్టినప్పుడే మనల్ని మనం నిరూపించుకోవాలి. ఈ క్రమంలోనే తాజాగా ఒక బిగ్ బాస్ బ్యూటీ కి ఏకంగా హీరోయిన్ గా అవకాశం లభించింది. ఏకంగా మూడు భాషల్లో ఈ సినిమా విడుదల కాబోతోంది అని తెలిసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆ అదృష్టవంతురాలు ఎవరో కాదు బిగ్ బాస్ తెలుగు సీజన్ సెవెన్ లో తన పెర్ఫార్మన్స్ తో అందరిని ఆకట్టుకొని.. రెండుసార్లు ఎంట్రీ ఇచ్చిన రతిక రోజ్. ఇకపోతే ఒక వర్గం ఆడియన్స్ ను ఈమె మెప్పించినా.. చాలావరకు ఈమెపై నెగటివిటీ పెరిగిపోయిందనే చెప్పాలి. కారణం ట్రయాంగిల్ లవ్ స్టోరీ.. అందరికీ చిరాకు తెప్పించింది. అలా హౌస్ లో నెగెటివిటీ మూటగట్టుకుని బయటకు వచ్చిన ఈమె అదే సమయంలో తండ్రిని కోల్పోయి ఎన్నో ఇబ్బందులు కూడా ఎదుర్కొంది. ఇకపోతే ఈమధ్య చిన్నచితక పాత్రలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్న ఈమె.. ఇప్పుడు ఏకంగా హీరోయిన్గా నటించే అవకాశాన్ని అందుకుంది.అదే 'ఎక్స్ వై' చిత్రం. సీవీ కుమార్ దర్శకత్వంలో బ్రానా, అనిజ్ ప్రభాకర్, శ్రీధర్ తదితర లో కీలకపాత్రలు పోషించారు. శ్రీకృష్ణ పిక్చర్స్, శ్రీ ఇంటర్నేషనల్ బ్యానర్ పై ఎంకే సాంబశివం నిర్మించిన ఈ సినిమా తెలుగుతో పాటు తమిళ్ , మలయాళం భాషల్లో కూడా విడుదలకు సిద్ధమవుతోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా మూవీ పోస్టర్ ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ఇరుది సుట్రు, పిజ్జా వంటి ప్రయోగాత్మక చిత్రాలను నిర్మించడంతోపాటు మాయావన్ చిత్రానికి దర్శకుడిగా పనిచేసి మంచి పేరు సొంతం చేసుకున్న సీవీ కుమార్ ఇప్పుడు మరో వైవిధ్యమైన కథాంశంతో ఎక్స్ వై అనే చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. ఇదొక డిఫరెంట్, న్యూ కంటెంట్ మూవీ అని కచ్చితంగా ప్రేక్షకుల మన్ననలు అందుకుంటుంది అని మేకర్స్ స్పష్టం చేస్తున్నారు. రతిక రోజ్ కెరియర్ విషయానికి వస్తే.. గతంలో నారప్ప, దృశ్యం 2, నేను స్టూడెంట్ సార్ లాంటి చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించిన ఈమె హీరోయిన్ అవ్వాలని ఎప్పటినుంచో కలలు కంది.. అందులో భాగంగానే బిగ్ బాస్ హౌస్ నుంచి రాగానే రాఘవేంద్రరావు సినిమాలో హీరోయిన్గా ఛాన్స్ వచ్చింది అని ఒక ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపింది. దాంతో ఆ న్యూస్ ఇంగ్లీష్ పేపర్ రావడంతో దానిని ఆమె పోస్ట్ చేస్తూ నా డ్రీమ్ నెరవేరింది అంటూ అప్పట్లో పోస్ట్ కూడా పెట్టింది. కానీ ఆ సినిమాకు సంబంధించి ఎటువంటి అప్డేట్ రాలేదు. కానీ ఇప్పుడు ఎక్స్ వై అనే కొత్త సినిమాతో హీరోయిన్గా మన ముందుకు రాబోతోంది . మరి హీరోయిన్ గా ఈ సినిమాతో రతిక ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.

## ఎల్లమ్మ ఎటు తేల్చుకోలేని పరిస్థితిలో డైరెక్టర్..?

బలగం లాంటి సూపర్ హిట్ సినిమా తర్వాత వేణు యెల్దండి ఎల్లమ్మ అంటూ మరో పవర్ ఫుల్ సినిమాతో రాబోతున్నాడు. ఈ సినిమా కూడా విలేజ్ బ్యాక్ డ్రాప్ తోనే వస్తుంది. అంతేకాదు ఈ సినిమా పీరియాడికల్ స్టోరీగా ఉంటుందట. ఈ సినిమా కథకు కథానాయకుడిగా రకరకాల పేర్లు వినిపించాయి. ఒక హీరోతో దాదాపు షూటింగ్ మొదలు పెట్టడమే అని అనుకోగా ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లు ఏర్పడ్డాయి. ఫైనల్ గా మ్యూజిక్ డైరెక్టర్ రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాతో తెరంగేట్రం చేస్తున్నారు. ఈ కథను ఆయన చేయాలని ఉంది కాబట్టే ఇన్ని రోజులుగా.. ఇన్ని ట్విస్ట్ లతో కొనసాగిందని చెప్పొచ్చు. దేవి శ్రీ ప్రసాద్ హీరోగా ఎల్లమ్మ.. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ లో భాగంగానే డైరెక్టర్ వేణు సినిమాకు అజయ్ అతుల్ ని మ్యూజిక్ డైరెక్టర్ గా ఫిక్స్ చేసుకుని సినిమా కోసం కొన్ని కంపోజిషన్స్ కూడా రెడీ చేయించారట. ఐతే దేవి శ్రీ ప్రసాద్ హీరోగా చేస్తూ వేరే కంపోజర్స్ మ్యూజిక్ ఇస్తారా అన్నది కాస్త డౌట్ పడాల్సిన విషయమే. ఎందుకంటే తను హీరోగా చేసే సినిమాకు డి.ఎస్.పి తన ప్రాణం పెట్టి పాటలు ఇస్తాడు. ఎందుకంటే ఈ పాటలు.. ఈ సినిమా తన కెరీర్ లో చాలా ప్రాముఖ్యంగా ఉంటాయి కాబట్టి. ం అందుకే అజయ్ అతుల్ తో మాట్లాడి.. వాళ్లని తప్పించే ప్రయత్నాల్లో ఉన్నారట మేకర్స్. ఎలాగు సినిమా షూటింగ్ స్టార్ట్ చేయలేదు కాబట్టి అది అంత పెద్ద ఇష్యూ కాకపోవచ్చు. ఐతే దేవి శ్రీ ప్రసాద్ వచ్చాడు కాబట్టే ఈ మ్యూజిక్ మార్పులు జరుగుతున్నాయి. అతను కాకుండా వేరే హీరో ఎవరు చేసినా అజయ్ అతుల్ లనే కంపోజర్స్ గా కొనసాగించే వారు. ఐతే ఈ విషయాలన్నీ డైరెక్టర్ వేణుకి కాస్త హెడేక్ గా మారినట్టుగానే ఉన్నాయి. దిల్ రాజు ఈసారి బడ్జెట్ కూడా..ఐతే సినిమా పై ఇంపాక్ట్ పడకుండా తను చేయాల్సిన పని త్వరగా మొదలు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు వేణు. బలగం తర్వాత తనపై పూర్తి నమ్మకంతో దిల్ రాజు ఈసారి బడ్జెట్ కూడా భారీగా పెట్టేస్తున్నాడట. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ హీరోగా చేస్తున్నాడు కాబట్టి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. ఎల్లమ్మ సినిమాలో టైటిల్ రోల్ లో మహానటి కీర్తి సురేష్ నటిస్తుంది. సినిమాలో ఆమెకు చాలా స్కోప్ ఉన్న రోల్ దొరికిందని.. సినిమా తప్పకుండా మరో అవార్డ్ విన్నింగ్ పర్ఫార్మెన్స్ స్కోప్ ఉందని తెలుస్తుంది.



## తండ్రి కాబోతున్న మరో యువ హీరో!



టాలీవుడ్‌లో ఈ మధ్య వరుసగా గుడ్ న్యూస్‌లు వినిపిస్తున్నాయి. మెగా ఇంట ఉపాసన సీమంతం వేడుకలు ఘనంగా జరగడం, వరుణ్ తేజ్ తండ్రి కావడం.. ఇలా సెలబ్రిటీల ఇళ్లలో సంతోషకరమైన వార్తలు ఫ్యాన్స్‌ను ఆనందంలో ముంచెత్తుతున్నాయి. ఇప్పుడు ఈ సంబరాల జాబితాలోకి మరో పెద్ద ఫ్యామిలీ వచ్చి చేరింది. అదే దగ్గుబాటి కుటుంబం. ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి, ఆయన సతీమణి మిహిక బజాజ్ త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారు. ఈ వార్త తెలియడంతో దగ్గుబాటి ఫ్యామిలీలో ఆనందం వెల్లివిరిసింది. ముఖ్యంగా, నిర్మాత సురేష్ బాబు మరోసారి తాతయ్య కాబోతున్న సంబరంలో ఉన్నారట. కుటుంబ సభ్యులంతా ఈ కొత్త ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ వార్తతో టాలీవుడ్‌లో సెలబ్రేషన్స్ మూడ్ మరింత పెరిగింది. చిరంజీవి ఇంట ఉపాసన కవలలతో రెట్టింపు సంతోషం రాబోతుంటే, వరుణ్ తేజ్ ఇంట ఇప్పటికే వారసుడు వచ్చేశాడు. ఇప్పుడు రానా దంపతులు కూడా తమ మొదటి బిడ్డ కోసం ఎదురుచూస్తుండటం విశేషం. దిగ్గజ నిర్మాత డి. రామానాయుడు వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఆయన ఇద్దరు కుమారులలో, సురేష్ బాబు తనయుడిగా రానా ఇప్పటికే మంచి గుర్తింపు అందుకున్నాడు. ఈ తరం దగ్గుబాటి అబ్బాయిలలో ఫస్ట్ అతనే వివాహం చేసుకున్నాడు. విక్టరీ వెంకటేష్ కుమారుడు ఇంకా చిన్నవాడు కావడంతో, దగ్గుబాటి ఫ్యామిలీ నెక్స్ట్ జనరేషన్ రానా దంపతులతోనే ప్రారంభం కాబోతోంది. ఈ బిడ్డ రాకతో ఆ కుటుంబంలో ఒక కొత్త శకం మొదలవనుందని చెప్పొచ్చు. రానా దగ్గుబాటి కేవలం నటుడిగానే కాకుండా, నిర్మాతగా, వ్యాపారవేత్తగా పలు రంగాల్లో యాక్టివ్‌గా ఉంటున్నారు. సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తూనే, తన భార్యతో కలిసి ఎక్కువగా ముంబైలో సమయం గడుపుతున్నారని తెలుస్తోంది. ఆయన కెరీర్ ఎంత బిజీగా ఉన్నా, ఇప్పుడు వ్యక్తిగత జీవితంలో ఈ కొత్త ఆనందం కోసం ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మొత్తం మీద, దగ్గుబాటి కుటుంబంలో రాబోతున్న ఈ కొత్త సభ్యుడి కోసం ఫ్యాన్స్, ఇండస్ట్రీ వర్గాలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఇక ప్రస్తుతం రానా పలు కొత్త తరహా కథలపై చర్చలు జరుపుతున్నారు. దుల్కర్ సల్మాన్ కాంత సినిమాకు కూడా ఆయన సహా నిర్మాతగా ఉన్నారు.

## మొన్న రాజమౌళి.. ఇప్పుడు నీల్!

: తెలుగు సినిమా మేకర్స్ ఒకప్పుడు లొకేషన్ల విషయంలో అస్సలు రాజీ పడేవారు కాదు. పాటల కోసం, కీలక సన్నివేశాల కోసం ప్రపంచాన్ని చుట్టేశారు. స్విట్జర్లాండ్, యూరప్, అమెరికా.. ఇలా ప్రతీ అందమైన ప్రదేశాన్ని మన తెరపై ఆవిష్కరించారు. కానీ, మధ్యలో కొన్ని కారణాల వల్ల ఆ ట్రెండ్ తగ్గింది. ఎక్కువ శాతం షూటింగ్స్ ఇండోర్ సెట్స్‌కే పరిమితమయ్యాయి. అయితే, ఇప్పుడు మన దర్శక, నిర్మాతలు మళ్లీ ఆ అవుట్‌డోర్ మ్యాజిక్‌ను రీ డిస్కవర్ చేస్తున్నట్లున్నారు. ఈసారి వాళ్ల చూపు పడింది అందరూ ఊహించే యూరప్‌పై కాదు, ఒక కొత్త ఖండంపై. ఆ కొత్త హబ్ మరేదో కాదు.. ఆఫ్రికా. అవును, ఇప్పుడు టాలీవుడ్ భారీ ప్రాజెక్టుల కెమెరాలు ఆఫ్రికా వైపు తిరుగుతున్నాయి. ఇది కేవలం లొకేషన్ మార్పు కాదు, తెలుగు సినిమా విజువల్ లాంగ్వేజ్‌లోనే ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికే ప్రయత్నంలా కనిపిస్తోంది. ఇప్పటివరకు పెద్దగా చూడని డిఫరెంట్ కల్చరల్ బ్యాక్‌డ్రాప్స్‌తో ప్రేక్షకులకు ఒక సరికొత్తే వెనుక ఉండి ఉండొచ్చు. ఈ కొత్త ట్రెండ్‌ను మొదలుపెట్టింది గ్లోబల్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి. ఆయన మహేష్ బాబుతో చేస్తున్న గ్లోబ్-ట్రాటింగ్ అడ్వెంచర్ సినిమా కోసం ఇప్పటికే సౌత్ ఆఫ్రికాలో ఒక షెడ్యూల్ పూర్తి చేశారు. యాక్షన్, అడ్వెంచర్, మైథాలజీ అంశాలున్న ఈ కథకు ఆఫ్రికాలోని వైవిధ్యమైన లొకేషన్లు పర్ఫెక్ట్‌గా సరిపోతాయని జక్కన్న భావించి ఉండొచ్చు. ఈ సినిమా విజువల్స్ ఏ రేంజ్‌లో ఉండబోతున్నాయో ఊహించుకోవచ్చు. మరో మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కూడా పయనిస్తున్నాడు. ఆయన యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో తీస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'డ్రాగన్' కోసం నార్త్ ఆఫ్రికాలోని ట్యునీషియాలో లొకేషన్ల వేట మొదలుపెట్టారు. త్వరలోనే అక్కడ కీలకమైన షెడ్యూల్‌ను కూడా ప్లాన్ చేస్తున్నారట. ఇలా ఇద్దరు టాప్ డైరెక్టర్లు, రెండు భారీ బడ్జెట్ సినిమాలు ఒకేసారి ఆఫ్రికాను ఎంచుకోవడం కేవలం యాదృచ్ఛికం కాకపోవచ్చు.



## రాహుల్ అలా చేస్తారనుకోలేదు.. ఆశ్చర్యంలో రష్మిక!

: రష్మిక మందన్నా.. ప్రస్తుతం ఈ హీరోయిన్ చేతిలో ఉన్నన్ని ప్రాజెక్టులు స్టార్ హీరోల చేతిలో కూడా లేవు. అలా దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్న రీతిలో అవకాశాలు వచ్చినప్పుడే వాటిని వినియోగించుకుంటుంది.తన చేతి దాక వచ్చిన ఏ ఒక్క ప్రాజెక్టును కూడా రిజెక్ట్ చేయకుండా ప్రతి ఒక్క సినిమాని ఎంత కష్టమైనా సరే మూడు నాలుగు షిఫ్టుల్లో అయినా వర్క్ చేస్తూ తిండి నిద్రా లేకుండా సినిమాల కోసమే తన టైమ్ మొత్తాన్ని కేటాయిస్తోంది. అలాంటి ఈ ముద్దుగుమ్మ ఈ ఏడాది ఏకంగా ఛావా, కుబేర, సికందర్ వంటి మూడు సినిమాలతో ఇప్పటికే బాక్సాఫీస్ ని షేక్ చేసింది. ఇక ఈ మూడు సినిమాల్లో ఛావా, కుబేర రెండు కూడా బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించాయి. అటు సికందర్ మూవీ ఫ్లాఫ్ అయినా కూడా ఆ ఫ్లాఫ్ రిజల్ట్ రష్మిక సినిమాలపై ఏమి పడలేదు. ఈ ఏడాది ఇప్పటికే మూడు సినిమాలు చేసినప్పటికీ మరో సినిమా విడుదలయ్యింది. అలా రష్మిక బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా తో కలిసి చేసిన థామా మూవీ ఇప్పటికే విడుదలై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమా విడుదలైన కొద్ది రోజులకే రష్మిక నటించిన మరో మూవీ కూడా విడుదల కాబోతోంది.. అదే ది గర్ల్ ఫ్రెండ్..అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడు లు నిర్మాతలుగా..రష్మిక మందన్నా నటించిన తాజా మూవీ ది గర్ల్ ఫ్రెండ్.. కన్నడ నటుడు దీక్షిత్ శెట్టి ఇందులో ప్రధాన పాత్ర పోషించారు. ఈ మూవీకి సింగర్ చిన్మయి భర్త రాహుల్ రవీంద్రన్ దర్శకుడిగా చేశారు. తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా రాహుల్ రవీంద్రన్ ని పొగుడుతూ రష్మిక ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. సింగర్ చిన్మయి నిర్వహించిన ఇంటర్వ్యూలో పాల్గొంది రష్మిక.. ఇందులో రాహుల్ రవీంద్రన్ గురించి మాట్లాడుతూ.. "నేను ఇప్పటివరకు చాలా సినిమాలు చేశాను.కానీ కాస్ట్యూమ్ గురించి అస్సలు ఆలోచించను. వాళ్ళు షూటింగ్ సెట్లోకి వెళ్ళగానే ఈ కాస్ట్యూమ్ వేసుకొని రా అని అంటే.. ఒక్క నిమిషం కూడా అడ్డు చెప్పకుండా వెళ్లి క్యాస్ట్యూమ్ ను ధరించి వస్తాను.కానీ ఫర్ ది ఫస్ట్ టైం రాహుల్ రవీంద్రన్ నా దగ్గరికి వచ్చి నీకు ఇష్టం ఉన్న కాస్ట్యూమ్ సెలెక్ట్ చేసుకోమని చెప్పారు. ఇక ఆయన మాటలకి నేను షాక్ అయ్యా. అసలు ఈయన ఎందుకు నన్ను సెలెక్ట్ చేసుకోమని అడుగుతున్నారు అని నన్ను నేనే ప్రశ్నించుకున్నాను. అసలు రాహుల్ అలా అడుగుతారని అలా చేస్తారని నేను అనుకోలేదు. ఆయన మాటలకి మొదట నేను ఆశ్చర్యపోయాను. ఇప్పటివరకు ఎవరూ కూడా నన్ను ఇలా అడగలేదు. మొదటిసారి రాహుల్ అలా అడిగేసరికి షాక్ లో మునిగిపోయాను "అంటూ రష్మిక రాహుల్ రవీంద్రన్ ని పొగిడింది. అయితే హీరోయిన్స్ ఎవరైనా సరే డైరెక్టర్ చెప్పిన కాస్ట్యూమ్స్ వేసుకోవాల్సి వస్తుంది. హీరోయిన్లకు ఇష్టం లేకపోయినా సరే డైరెక్టర్ చెప్పిందే చేయాలి. కానీ రాహుల్ రవీంద్రన్ మాత్రం హీరోయిన్ ని కాస్ట్యూమ్ సెలెక్ట్ చేసుకోమని చెప్పడం చాలా గ్రేట్ అని రష్మిక పొగిడింది. రష్మిక మందన్నా నటించిన ది గర్ల్ ఫ్రెండ్ మూవీ నవంబర్ 7న విడుదల కాబోతోంది.. ఈ సినిమానే కాకుండా రష్మిక రెయిన్బో, మైసా అనే లేడీ ఓరియంటెడ్ మూవీస్ లో కూడా నటిస్తోంది.అలాగే అల్లు అర్జున్ హీరోగా.. అట్లీ డైరెక్షన్లో వస్తున్న మూవీలో కూడా రష్మిక గెస్ట్ రోల్ పోషిస్తుందట. అంతేకాకుండా ఈ ముద్దుగుమ్మ చేతిలో పుష్ప-3, అనిమల్ -2 సీక్వెల్ మూవీస్ కూడా ఉన్నాయి. అలా వరుస సినిమాలతో ఏడాదికి నాలుగైదు సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడుపుతోంది రష్మిక.



# మొంథా తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తత తో, సమన్వయంతో పని చేయాలి

వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రైవేట్ పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరినట్లైతే వెంటనే అద్దె భవనంలోకి వెళ్లాలి

ప్రతి శాఖ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి

దుర్బల వంతెన, రోడ్లు ఉన్నట్లయితే వెంటనే మూసివేయాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



కర్నూలు(విజయసారథి):మొంథా తుఫాన్ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి, సమన్వయంతో పని చేయాలన్నారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.కర్నూలు జిల్లాలో 27 వ తేదీన భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు.ఆయా శాఖల అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రిజర్వాయర్లు,చెరువులు, లోతట్టు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, నదీతీర ప్రాంతాలను పరిశీలించి, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా, తగిన నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాలు, నీటిపారుదల, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు.చెరువు గట్లు ఏమైనా బలహీనంగా ఉన్నాయా అని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ ట్యాంక్ లను అన్నిటిని పరిశీలించాలన్నారు. సుంకేసుల రిజర్వాయరు పరిస్థితి ఔట్ ఫ్లో, ఇన్ ఫ్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ల బండ్స్ ను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.తక్షణ స్పందన చర్యలు తీసుకునే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు.జీరో క్యాజువలిటీ జీరో డ్యామేజ్ ఉండాలన్నారు.ప్రతి యొక్క శాఖ వారు వారి వారి శాఖల పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలకి సంబంధించి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.రోడ్లు, భవనాలు, కల్వర్టు, బ్రిడ్జి లు ఏ స్థితిలో ఉన్నాయని పరిశీలించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.జేసిబి, కటింగ్ మెషిన్ లను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాల భవనాలు శిథిలావస్థకు చేరినట్లైతే వెంటనే అద్దె భవనంలోకి వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వంతెనలు బాగా లేనట్లయితే వెంటనే మూసివేయాలని కలెక్టర్ ఆర్ డి ఓ లను ఆదేశించారు.జిల్లాలో ఉన్న లోతట్టు ప్రాంతాలను ముందుగా గుర్తించాలన్నారు.లోతట్టు ప్రాంతాలలో ఉండే జనాభా ఆధారంగా షెల్టర్, భోజనం, స్నాక్స్, ఏర్పాటు చేసే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు.పిల్లలకు పాలు, బ్రెడ్ ప్యాకెట్ కూడా ఉండాలన్నారు.అందుకు సంబంధించి రేషన్ షాప్ లను మ్యాపింగ్ చేసుకోవాలని కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు. షెల్టర్ హోమ్ లను కూడా గుర్తించి ప్రతి షెల్టర్ లో ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య బృందాలను, అవసరమైన మందులు, చికిత్సా పరికరాలు సిద్ధంగా ఉంచాలన్నారు.నీటి కాలుష్యం వల్ల వ్యాధులు (డయేరియా, టైఫాయిడ్, మలేరియా) వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్లోరినేషన్ చర్యలు పర్యవేక్షించి, సురక్షిత తాగునీరు అందేలా చూడాలన్నారు. ఫీల్డ్ హెల్త్ సిబ్బంది ద్వారా గ్రామాల్లో ప్రజలకు జాగ్రత్త సూచనలు అందించాలన్నారు. వర్షాల కారణంగా నీరు నిలిచే ప్రదేశాల్లో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించకుండా ఫాగింగ్, స్ప్రేలు నిర్వహించాలన్నారు. అంబులెన్స్ సేవలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గర్భవతులు ఎవరైనా డెలివరీ టైమ్ దగ్గరగా వచ్చిన వారు ఉంటే వారిని దగ్గరలో ఉండే ఆసుపత్రిలో చేర్పించేందుకు గాను అంబులెన్స్ లను సిద్దంగా ఉంచుకోవాలన్నారు.పంటల స్థితిని పర్యవేక్షించి రైతులకు తగిన సలహాలు అందించాలన్నారు.పత్తి, ఉల్లి పంటల హార్వెస్టింగ్ కు సంబంధించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.అగ్నిమాపక శాఖకు సంబంధించి అవసరమైన రెస్క్యూ సిబ్బంది ని, లైఫ్ జాకెట్, లైఫ్ బాయ్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.విద్యుత్ శాఖ కు సంబంధించి అని సబ్ స్టేషన్ ల వద్ద జనరేటర్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.సబ్ స్టేషన్ లు అన్నిటిని ఒకసారి వెరిఫై చేయాలన్నారు.పశు సంవర్థక శాఖ కు సంబంధించి ఫస్ట్ ఎయిడ్ కిట్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.హౌసింగ్, గ్రామ వార్డు సచివాలయాల కు సంబంధించి ప్రజల నుండి మంచి ఫీడ్ బ్యాక్ వచ్చే విధంగా పని చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా జరిగే కౌశలం, సిటిజన్ కే వై సీ, స్కూల్ ఇన్స్పెక్షన్లు, పీజీఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ తదితర యాక్టివిటీస్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.స్కూల్ ఇన్స్పెక్షన్స్ కు సంబంధించి తనిఖీ చేయని సచివాలయ సిబ్బందికి నోటీసులు జారీచేయాలని కలెక్టర్ జడ్పీ సీఈవో ను ఆదేశించారు. అలాగే పీజీఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్ లో కూడా కొన్ని మండలాలు వెనుకబడి ఉన్నాయని, వీటిపై పురోగతి చూపాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.చేపల వేటకు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లైఫ్ జాకెట్, పుట్టిలు, లైఫ్ బాయ్ లను, స్విమ్మర్ వివరాలను అన్నిటిని కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బిఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్, జియో నెట్వర్క్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య , డ్వామా పిడి వెంకటరమణయ్య , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, సిపిఓ భారతి, డిపిఓ భాస్కర్ , తదితరులు పాల్గొన్నారు.

# తప్పిన పెను ప్రమాదం..

స్కూల్ బస్సుపై తెగిపడిన విద్యుత్ తీగ



సంగారెడ్డి: సదాశివపేట పట్టణంలో ఘోర ప్రమాదం తప్పింది. పాఠశాలకు వెళ్తుండగా.. పాఠశాల బస్సుపై విద్యుత్ తీగ తెగిపడింది. దీంతో వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ బస్సును ఆపి విద్యార్థులను కిందకి దించారు. పక్కనే ఉన్న స్థానికులు కూడా సహాయం చేయడంతో.. బస్సులోని విద్యార్థులు అందరూ క్షేమంగా బయటపడినట్లు సమాచారం. అయితే స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అయితే.. విద్యుత్ తీగ పాఠశాల బస్సుపై తెగిపడటంతో విద్యుత్ శాఖపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లే.. తీగ తెగిపడిందని ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా.. విద్యార్థుల ప్రాణాలు పోయేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగపోవడంతో.. అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# ఐకేపీ కేంద్రాల్లో తప్పుడు తూకాలు : అంబటి చిరంజీవి



కట్టంగూర్, అక్టోబర్ 25 : కట్టంగూర్ మండలంలోని ఈదులూరు, అయిటిపాముల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పుడు తూకాలతో రైతులను మోసం చేస్తున్నారని అఖిల భారత రైతు కూలీ సంఘం నల్లగొండ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి ఆరోపించారు. శనివారం మండలంలోని ఈదులూరు, కల్మెర, అయిటిపాముల కట్టంగూర్ లోని పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి తడిచిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్షాలకు కేంద్రాల్లోని ధాన్యం తడిచి రైతులు అరిగోస పడుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు.కేంద్రాల్లో పట్టాలను అందుబాటులో ఉంచకపోవడంతో పాటు సరైన సౌకర్యాలు కల్పిండంలో అధికారులు విఫలమైయ్యారని ఆరోపించారు. తడిచిన వడ్లు ఆరబెట్టేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నా, సంబంధిత అధికారులు కేంద్రాలను సందర్శించడం లేదన్నారు. కొనుగోళ్లను వేగవంతం చేసి అకాల వర్షానికి కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసి సన్నాలకు రూ.500 బోనస్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గజ్జి రవి, బిరెడ్డి సత్తిరెడ్డి, అంబటి వెంకటేశం, కొండి యాదగిరి రెడ్డి, మామిడి ఎల్లయ్య, గజ్జి మల్లయ్య, బూరుగు సత్తయ్య, బీవీ. చారి, వెంకటయ్య, మల్లమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# వికలాంగుడైన మాజీ ప్రభుత్వ అధికారి ఇఎల్ బిల్లు, పెన్షన్ కోసం నెలల తరబడి ఎదురుచూపులు

విలవిలలాడుతున్న జీవితం

ఫైనాన్స్ శాఖ ఏం చేస్తోంది?-

ఇలాంటి సందర్భాల్లో ఫైనాన్స్ శాఖ, గవర్నర్, సచివాలయం వంటి సంస్థలు మానవతా దృష్టితో స్పందించాలి

ఒక వికలాంగ మాజీ అధికారి, ఆయన భార్య ఇద్దరూ జీవన పోరాటం చేస్తున్న స్థితి

సిస్టమ్ మానవత్వం కోల్పోయిన దుస్థితికి ప్రతీక.

ముఖ్యమంత్రి, ఫైనాన్స్ శాఖ మంత్రి, ప్రధాన కార్యదర్శి ఈ అంశాన్ని వ్యక్తిగతంగా పరిశీలించి, భోగి వెంకట సత్యనారాయణ బిల్లులు తక్షణమే ఆమోదించి, పెన్షన్ విడుదలకు చర్యలు తీసుకోవాలి



.ప్రత్యేక ప్రతినిధి ? ‘‘విజయ సారథి’’, విజయవాడ.విజయవాడ(విజయసారథి):సేవలో ఉన్నప్పుడు ప్రజలకు, ప్రభుత్వానికి అంకితభావంతో పని చేసిన ఒక ప్రభుత్వ అధికారి ? రిటైర్మెంట్ తర్వాత వ్యవస్థ నిర్లక్ష్యంతో జీవన యుద్ధం చేస్తున్నాడు! ఇది కేవలం ఒక వ్యక్తి కథ కాదు. ఇది ఒక వ్యవస్థ మానవతా వైఫల్యానికి ప్రతిబింబం.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, ప్రజాసంబంధాల శాఖలో విశిష్టంగా సేవలందించిన మాజీ స్పెషల్ ఆఫీసర్ భోగి వెంకట సత్యనారాయణ ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో విలవిలలాడుతున్నారు.న్యూఢిల్లీలోని ఏపీ ఇన్ఫర్మేషన్ సెంటర్ లో స్పెషల్ ఆఫీసర్ గా పని చేస్తూ జనవరి 2025లో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఆయన, మార్చి నెలలో జరిగిన పెద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన గాయాలతో చికిత్స పొందారు. రైట్ హిప్ వద్ద బాల్,రాడ్ ఆపరేషన్ చేయించుకోవడంతో గడచిన నెలలుగా కదలికలు కూడా కష్టమైన పరిస్థితిలో ఉన్నారు.చికిత్సకు దాచుకున్న డబ్బంతా ఖర్చైపోవడంతో కుటుంబ పోషణకే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితి దారుణంగా ఉండగా, ఆయన పెన్షన్ పత్రాలు ఇప్పటికీ కార్యాలయం నుంచి క్లియర్ కాలేదు. అంతేకాక, ఆయన బిల్లులు (బిల్లు నెంబర్స్: 2025-847965, 2025-851306) జూన్ 2025 నుంచి ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌లో పెండింగ్‌లోనే ఉన్నట్లు సమాచారం. ఒక వికలాంగ రిటైర్డ్ అధికారి జీవనాధారంగా ఎదురుచూస్తున్న ఈ బిల్లులు ఇంకా ఆమోదం పొందకపోవడం,వ్యవస్థ మానవత్వం కోల్పోయిందని చెప్పక తప్పదు.ప్రస్తుతం ఆయన విజయవాడలో ఒక ఫ్లాట్‌లో నివసిస్తూ, నెలకు రూ.33,000/- ఈఎంఐ చెల్లించాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ, గత నాలుగు నెలలుగా బ్యాంకు ఈఎంఐలు చెల్లించలేకపోతున్నారు. బ్యాంకు వాళ్లు ఇంటికి వచ్చి తాళం వేస్తాము ఖాళీ చేయనని ఒత్తిడి చేస్తున్నారు.30 ఏళ్లుగా కష్టపడి సేవలందించిన ప్రభుత్వ అధికారి, అది కూడా వికలాంగుడిగా ఉన్న వ్యక్తి, తన చివరి రోజుల్లో ఇంత ఆర్థిక కష్టాల్లో ఉండడం ప్రభుత్వ యంత్రాంగం స్పందించాల్సిన విషాదకర అంశంగా మారింది.కుటుంబం ఎదుర్కొంటున్న మరో దెబ్బ.సత్యనారాయణ భార్య సుంకురు మాధవి రాణి, 2019 జూలై నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బంగ్లాలో అవుట్‌సోర్సింగ్ లో పనిచేస్తున్నారు. అయితే ఆమె భర్తకు పెద్ద ప్రమాదం జరిగిన తర్వాత 20 రోజుల సెలవు తీసుకుని భర్త సేవలో పాల్గొన్నారు. సెలవు ముగిసిన తర్వాత తిరిగి విధుల్లో చేరడానికి వెళ్తే “ప్రస్తుతం మీ సేవలు అవసరం లేవు, అవసరమైతే పిలుస్తాము”అంటూ ఆఫీసు అధికారులు ఆఫీసు లోపలకి కూడా రానివ్వకుండా బయట నుంచే పంపించారు. అప్పటినుంచి ఆమెను విధుల్లోకి తిరిగి పిలవలేదు. జీతం కూడా నిలిపివేశారు. ఇటు భర్తకు పెన్షన్ లేదు, ఇఎల్. బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటు భార్య ఉద్యోగం పోయింది. ఇద్దరూ ఇప్పుడు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఒకప్పుడు ప్రభుత్వ వ్యవస్థలో భాగంగా ఉన్న ఈ దంపతులు, ఇప్పుడు అదే వ్యవస్థ చేతుల్లోనే నిరాశ్రయులైపోవడం సిస్టమ్ మానవత్వం కోల్పోయిన దుస్థితికి ప్రతీక.”విజయ సారథి” ప్రతినిధితో భోగి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ,తన ఇఎల్. బిల్లులు ఆమోదం పొందేలా ఫైనాన్స్ శాఖ దయచేసి వెంటనే చర్యలు తీసుకోవాలని, అలాగే పెన్షన్ కూడా వెంటనే రిలీజ్ చేయాలని నేను రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా ఆర్థిక శాఖ అధికారులకు విన్నవించుకుంటున్నాను” అని తెలిపారు అలానే నా భార్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కార్యాలయం లో తిరిగి విధుల్లోకి తీసుకోవాలని గవర్నర్ కార్యాలయాన్ని కోరుతున్నట్లు తెలియజేశారు.- మానవతా దృక్పథం అవసరం ? చర్య తీసుకోవాలి.ఇలాంటి సందర్భాల్లో ఫైనాన్స్ శాఖ, గవర్నర్ సచివాలయం వంటి సంస్థలు మానవతా దృష్టితో స్పందించాలి. ఒక వికలాంగ మాజీ అధికారి, ఆయన భార్య ఇద్దరూ జీవన పోరాటం చేస్తున్న ఈ స్థితిలో, ఫైనాన్స్ శాఖ బిల్లులు ఆమోదించి, పెన్షన్ విడుదల చేయడం ? కేవలం ఒక ఫైల్ క్లియర్ చేయడమే కాదు, ఒక కుటుంబం బతుకు నిలబెట్టడమే.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఫైనాన్స్ శాఖ మంత్రి, ప్రధాన కార్యదర్శి ఈ అంశాన్ని వ్యక్తిగతంగా పరిశీలించి,భోగి వెంకట సత్యనారాయణ ఇఎల్. బిల్లులు తక్షణమే ఆమోదించాలి,ఆయనకు పెన్షన్ వెంటనే విడుదల చేయాలి,ఆయన భార్య సుంకురు మాధవి రాణిని గవర్నర్ బంగ్లా డ్యూటీకి తిరిగి పిలవాలి.సర్కారు ఉద్యోగి సేవలు ముగిసిన తర్వాత కూడా, ఆ సేవలకు తగిన గౌరవం ఇవ్వకపోతే ? ప్రజా వ్యవస్థలో మానవతా విలువలు ఎక్కడ మిగులుతాయి.? “వికలాంగుడైనా, ప్రజాసేవలో నిలదొక్కుకున్న అధికారి”కి ఈ విధంగా ఎదురవుతున్న నిర్లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టకు మచ్చ కాదా?అని “ విజయ సారథి దినపత్రిక ప్రశ్నిస్తుంది?ప్రజాసేవకులు గౌరవం కోల్పోకూడదు. మానవతా దృక్పథంతో స్పందించడమే ? నిజమైన “గుడ్ గవర్నెన్స్” లక్షణం.

# రైతులు తగిన జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు.. ఎండు తెగులు నివారణపై ఏఈఓ నాగార్జున

తొగుట, అక్టోబర్ 25 : పెద్ద మాసాన్ పల్లి గ్రామం వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున ఎండు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడి వినియోగం, రైతు స్థాయిలో ట్రైకోడెర్మా విరిడిని పశువుల ఎరువులో వృద్ధి చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈఓ నాగార్జున మాట్లాడుతూ.. వానాకాలం మొక్కజొన్న పంటకు ఎండు తెగులు ఆశించింది.రైతులు యాసంగి కూడా అదే భూమిలో పంట మార్పిడి లేకుండా మళ్లీ మొక్కజొన్న లేదా బీన్స్ వంటి పంటలు సాగు చేసినట్లయితే మళ్లీ ఎండు తెగులు సోకే అవకాశం ఉంటుంది. కావున రైతులు తగు జాగ్రత్తలు పాటించినట్లయితే ఈ యాసంగి అధిక దిగుబడులు పొందవచ్చునన్నారు.ఎండు తెగుళ్ల నివారణ కొరకు విత్తనం విత్తేముందు ట్రైకోడెర్మా విరిడితో నేల, విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ట్రైకోడెర్మా విరిడి అనేది బూజు జాతికి చెందిన శిలీంద్ర నాశిని. ఇది పంటలకు హాని కలిగించే శిలీంద్రాలను ఆశించి, నిర్మూలిస్తుంది. వివిధ పంటల్లో శిలీంధ్రపు తెగుళ్లైన ఎండు తెగులు, వేరుకుళ్లు తెగుళ్లను సమర్ధవంతంగా అరికట్టడానికి ట్రైకోడెర్మా విరిడి జీవ శిలీంధ్రం ఎంతో ఉపయోగపడుతుంది.విత్తన శుద్ధి ఒక్క కిలో విత్తనానికి ట్రైకోడెర్మా వెరిడి పొడి 10గ్రాములు, ద్రవరూపంలో అయితే 10 ఎంఎల్ విత్తనానికి పట్టించి 20 నిమిషాలు ఆరబెట్టిన తర్వాత విత్తుకోవాలని సూచించారు.

# ఐదు కిలోల బరువున్న శిశువు జననం

భద్రాద్రి కొత్తగూడెం,భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐదు కిలోల బరువున్న బాల భీముడికి జన్మనిచ్చింది ఓ గర్భిణీ. మణుగూరు పట్టణానికి చెందిన జోగునూరు రాణి అనే మహిళ పురిటినొప్పులతో భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేరింది. గర్భిణీకి ఈరోజు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం సురక్షితంగా కాన్పు చేయడంతో ఆ మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన మగ బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఐదు కిలోల బరువు ఉండడంతో వైద్య బృందం ఆశ్చర్యానికి లోనయ్యారు.పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు పట్టణానికి చెందిన జోగునూరు రాణి అనే మహిళ ప్రసవం కోసం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది.అక్కడ వైశ్యపరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఆమెకు షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం రాణిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రసవం కోసం వచ్చిన గర్భిణీ మహిళను భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేర్చుకున్న అనంతరం వైద్యులు గర్భిణీ రాణికి సాధారణ కాన్పు కష్టతరం కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో శస్త్రచికిత్స నిర్వహించి సురక్షితంగా డెలివరీ చేశారు. ప్రస్తుతం ఐదు కిలోల బరువుండి సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న శిశువుతోపాటు తల్లి కూడా క్షేమంగా ఉందని వైద్యులు తెలిపారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య బృందం కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో అందిస్తున్న సేవలకు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆలయంలో మంత్రి లక్ష్మణ్ ప్రమాణం

సిద్దిపేట,క్యాబినెట్ లో వ్యక్తిగత అంశాలపై చర్చ జరగలేదని వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రమాణం చేసారు. మంత్రి హరీష్ రావుకి మరో సవాల్ విసిరారు.అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ హైదరాబాద్ లో అతిపెద్ద 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహం వద్దకి రా. 20 నెలల్లో మేమేం చేశామో పదేళ్ళలో మీరేం చేశారో చర్చిద్దాం. మాజీ సీఎం కేసీఆర్ వస్తానంటే నేను మా సీఎం రేవంత్ రెడ్డిని తీసుకు వస్తా. మీతో వివాదం పెట్టుకోవడం మాకు ఇష్టం లేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే మేము ఎలా పని చేస్తున్నామో నిర్ణయిస్తారు. క్యాబినెట్ లో మంత్రుల వ్యక్తిగత అంశాలపై చర్చ జరగలేదని నేను ప్రమాణం చేస్తున్నా. హరీష్ రావు మాట్లాడిన మాటలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్న. గతంలో హరీష్ రావు ఎమ్మెల్యే కాకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తారా లేదా అన్నది కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పాలని అన్ననారు.

# ఉపాధి హామీ ఇంటింటి సర్వే కార్యక్రమం

## డ్వామా పథక సంచాలకులు ఆదిశేషారెడ్డి

కడప(విజయసారథి)జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకం ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులను గుర్తించడానికి ప్లానింగ్ ప్రాసెస్ 2026-27 లో భాగంగా వైయస్సార్ జిల్లాలోని అన్ని 35 గ్రామీణ మండలాలలో 2025 అక్టోబర్ 27 నుండినవంబర్ 1 వరకు ఉపాధి హామీ సిబ్బంది ద్వారా ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో ఏపీవోలు,ఈసీలు, ప్లాంటేషన్ సూపర్ వైజర్లు, జేఈలు,టిఏలు, బీఎఫ్టిలు లు, ఇతర సిబ్బంది పాల్గొని, ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి ఇంటిని సందర్శించి క్రింది అంశాలపై, పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి, పనుల గుర్తింపు కొరకు వివరాలు సేకరిస్తారు: 1. ఉపాధి హామీ పథకం ద్వారా అందించబడే హార్టికల్చర్ ప్లాంటేషన్ పనుల వివరాలను రైతులకు వివరిస్తూ పాంప్లెట్ పంపిణీ పంచడం జరుగుతుంది. 2. రైతుల భూముల వివరాలు, వారు ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలు, మరియు ఉపాధి హామీ100% ఉచితంగా ఇస్తున్న 27 రకాల పండ్ల, పూల, కలపనిచ్చే మొక్కలను నాటుకోవడానికి ఆసక్తి చూపే సన్న చిన్నకారు రైతుల వివరాలు సేకరణ. 3. ప్రస్తుతం ఇంటి ఆవరణలో మురుగు కాలువలు లేని వారికి ప్రతి ఇంటికి సోక్ పిట్ / కంపోస్ట్ పిట్ అవసరాన్ని గురించి వివరించి, వారు సోక్ పిట్, కంపోస్ట్ పిట్ చేసుకొనేలా ప్రోత్సహించడం. ఉపాధి హామీ ద్వారా చేసుకొనే ఈ పనులు చేసుకొనే వారి వివరాలు సేకరించి వారికి ఆ పనులు చేసుకోవడానికి ఉపాధి హామీ ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుంది.కావున, ఈ తేది 27.10.2025 నుండి 01.11.2025 వరకు ఉపాధి హామీసిబ్బంది ప్రతి గ్రామంలో అందుబాటులో ఉంటారు కావున, ప్రజలు ఈ అవకాశం వినియోగించుకొనేలా సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరే విధంగా జిల్లా స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని కోరడమైనది.

# ఈ నెల 27,28 వ తేదీలలో పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ లకు సెలవు

## జిల్లా ఇంచార్జి కలెక్టర్



కడప(విజయసారథి):మొంథా తుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, మరియు అంగన్వాడీ కేంద్రాలకు ఈ నెల 27,28 వ తేదీలలో సోమవారం,మంగళ వారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నిభందనలు అతిక్రమించిన వారిపై చర్యలు


## సిఐ రామాంజులు.



మంత్రాలయం(విజయసారథి):పోలీసు నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని సిఐ రామాంజులు హెచ్చరించారు. శనివారం స్థానిక భారత్ పెట్రోలియం బంక్ వద్ద నిభందనలను అతిక్రమించి రాంగ్ రూట్ లో వచ్చిన ద్విచక్ర వాహన దారులకు జరిమానాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై వాహనాల్లో మంత్రాలయం వస్తున్న భక్తులు తమ వాహనాలను ఇష్టారాజ్యంగా రోడ్డు నిలపరాదని సూచించారు. శనివారం ఆదివారాల్లో అధిక సంఖ్యలో వాహన దారుల నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ట్రాఫిక్ నియంత్రణ కష్ట సాధ్యంగా మారిందని భక్తులు సహకరించాలని కోరారు. లేని పక్షంలో జరిమానాలు వస్తామని హెచ్చరించారు.

# శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి బియ్యం విరాళం

.మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి బియ్యం, వెండి వస్తువులు విరాళంగా వచ్చినట్లు పీఠాధిపతి తెలిపారు. ముంబైకి చెందిన అశోక్ బట్టు అనే భక్తుడు 1,750 కిలోల బియ్యం, 500 గ్రాముల వెండి వస్తువులు ఇచ్చినట్లు తెలిపారు.



భక్తుడు తెచ్చిన బియ్యానికి పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ పూజలు చేశారు. అనంతరం విరాళం ఇచ్చిన భక్తుడికి పీఠాధిపతి శేష వస్త్రం ఫలమంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

# మోంతా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## 27, 28, 29 తేదీల్లో నంద్యాల జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక

## కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 08514-293903

## మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ బండ్‌లను పటిష్టం చేయండి

## మట్టి మిద్దెల్లో నివసిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల(విజయసారథి):బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మోంతా తుఫాను ఈ నెల 27, 28, 29 తేదీల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విపత్తు నిర్వహణపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, డిఆర్ఓ రాము నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మోంతా తుఫాను చెన్నై తీరం వైపు నుండి విశాఖపట్నం దిశగా గంటకు 90?110 కి.మీ వేగంతో



ఈదర గాలులతో కదులుతున్న నేపథ్యంలో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని... అందువల్ల అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో సుమారు 330 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయని, అందులో 200 ట్యాంకులు పూర్తి స్థాయిలో నిండి ఉన్నాయని, వీటి బండ్‌లను బలపరచాలని సంబంధిత మైనర్ ఇరిగేషన్ అధికారులకు కలెక్టర్ సూచించారు. తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు అన్ని విభాగాల అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ 08514?293903 ఫోన్ చేసి సమాచారాన్ని ఇవ్వొచ్చన్నారు.జిల్లాలో 21 వాగులు 54 గ్రామాల గుండా ప్రవహిస్తాయని, వాటి వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. అధిక వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ, పశు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల అధికారులునూ ఆదేశించారు. త్రాగునీటి వనరులు కలుషితం కాకుండా నిరంతరం నీటి నమూనాలు పరీక్షించి, అవసరమైతే ప్రత్యామ్నాయ వనరులు ఏర్పాటు చేయాలని డిపిఓ, డిప్యూటీ సీఈఓలకు సూచించారు. జిల్లాలో ఉన్న 13 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు సరిపడా నీటిని సరఫరా చేయగలిగేలా సక్రమ పర్యవేక్షణ చేయాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు అవసరమైన మందులు, అత్యవసర సామగ్రి సిద్ధంగా ఉంచుకోవాలని, గర్భిణీ స్త్రీలకు తగిన వైద్య సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో సుమారు 22 వేల కుటుంబాలు మట్టి మిద్దెల్లో నివాసం ఉంటున్నందున, వారికి రెవెన్యూ అధికారులు ముందస్తు నోటీసులు అందజేసి అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు సురక్షితంగా ఉండేలా ప్రత్యేక గదులు సిద్ధం చేయాలని కలెక్టర్ సంక్షేమ అధికారులను ఆదేశించారు. కుందూ నది, శ్యామ కాలువ పరివాహక ప్రాంతాలైన శ్యామ్ నగర్, దేవనగర్, బీసీ కాలనీ, గోపాల్ నగర్, సుందరయ్య నగర్, విశ్వనగర్, ఎన్జీవో కాలనీ, నూనెపల్లి, సలీంనగర్ ప్రాంతాల్లో సుమారు 600 కుటుంబాలు నీటి ప్రవాహానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకు అవసరమైన పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, కళ్యాణ మండపాలను పునరావాస కేంద్రాలుగా సిద్ధం చేయాలని ఆర్డీఓకు సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడానికి టామ్‌టామ్ ద్వారా సమాచారాన్ని అందించడమే కాక, పోలీసు విభాగం సహకారం తీసుకోవాలని సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పంటను వాయిదా వేయాలని, పంట నష్టాన్ని నివారించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. అలాగే పశువులకు అవసరమైన మందులు, మేత నిల్వలు సిద్ధంగా ఉంచి నష్టం జరగకుండా చూడాలని పశుసంవర్ధక అధికారులను ఆదేశించారు.ప్రజలు వాగులు, వంతెనలు, కాజ్వేలు దాటకుండా అప్రమత్తం చేయాలన్నారు. ఎవరైనా ప్రమాద పరిస్థితుల్లో చిక్కుకున్నట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ 08514?293903 నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల భద్రత మన ప్రధాన లక్ష్యమని ప్రతి అధికారి తన విభాగానికి సంబంధించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు

# రెండు వారాల్లో టిడ్కో ఇళ్ల పనులు పునఃప్రారంభం కావాలి

## మార్చి చివరి నాటికి వీలైనన్ని ఇళ్లు సిద్ధం చేయాలి

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం(విజయసారథి): రానున్న వారాల్లోపు అనంతపురం నగర శివారులోని చిన్మయనగర్ వద్ద టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు పునఃప్రారంభం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. అనంతపురంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం హౌసింగ్, టిడ్కో మున్సిపల్, పబ్లిక్ హెల్త్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల టిడ్కో ఇళ్లను పరిశీలించిన అక్కడున్న పరిస్థితుల గురించి అధికారులతో చర్చించారు. ఇప్పటికే 34 బ్లాక్స్ లో పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగినట్టు చెప్పారు. కాంట్రాక్టర్లు ఇంకా పనులు ప్రారంభించడం ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఆరా తీశారు. వచ్చే రెండు వారాల్లోపు కచ్చితంగా పనులు ప్రారంభం కావాలన్నారు. మార్చి చివరి నాటికి వీలైనన్ని ఎక్కువ ఇళ్లు పూర్తి కావాలన్నారు. ఇప్పటికే లబ్ధిదారులు



చాలా నష్టపోయారని.. ఇంకా ఆలస్యం సరికాదన్నారు. సబ్ స్టేషన్ లు, ఎలక్ట్రికల్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్లు సిద్ధం చేయాలన్నారు. అదే సమయంలో సీసీ రోడ్స్, డ్రైనేజీలు ఇతర మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలన్నారు. మరోవైపు అమృత్ 2.0 స్కీం కింద నగరంలో చేపట్టాల్సిన పనులపై సమీక్ష చేశారు. నీటి సరఫరా, డ్రైనేజీ ఇతర పనుల గురించి చర్చించారు. కాలనీల్లో ఎక్కడా నీటి సమస్యలు లేకుండా చూడాలని.. ఈ పథకం కింద నిధులు వస్తున్న నేపథ్యంలో పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

# కర్నూలు బస్సు ప్రమాద ఘటన

## వైరల్‌గా మారిన బైకర్ సిసి టీవి ఫుటేజ్

కర్నూలు,అక్టోబరు25 :కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం ఘటనలో బైకర్ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారిపోయింది.. బైక్‌ను బస్సు ఢీకొనడం.. కొంత దూరం అలాగే లాక్కెళ్లడంతో.. బైక్‌లో మంటలు.. ఆ తర్వాత బస్సులో మంటలు చెలరేగడంతోనే ప్రమాదం జరిగిందని అంచనా వేస్తున్నారు.. అయితే, ఈ బస్సు ప్రమాద ఘటనలో కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి.. ఇప్పటికే ప్రమాదానికి గురైన బస్సును నడిపిన డ్రైవర్ మిరియాల లక్ష్మయ్యను అరెస్ట్ చేశారు.. ఫేక్ సర్టిఫికెట్లతో హెవీ వెహికల్ లైసెన్స్ పొందినట్టు గుర్తించారు.. మరోవైపు.. ఇప్పుడు బైకర్ శివశంకర్ వీడియో వైరల్ అవుతోంది.. ఈ ప్రమాదానికి ముందు స్థానికంగా ఉన్న పెట్రోల్ బంక్‌లోకి బైక్‌పై శివశంకర్ వెళ్లిన వీడియో వైరల్‌గా మారింది.. పెట్రోల్ కొట్టించుకునేందుకు పెట్రోల్ బంక్‌కు వెళ్లాడు శివశంకర్.. అతడితోపాటు మరో యువకుడు బైక్ వెనకాల ఉన్నాడు.. అయితే, తిరిగి పెట్రోల్ బంక్ నుంచి వెళ్లిపోతున్న సమయంలో మాత్రం శివశంకర్ ఒకడే బైక్‌పై ఉన్నాడు. అంతేకాదు. ఆ సమయంలో శివశంకర్ మద్యం మత్తులో ఉన్నట్లుగా దృశ్యాలను చూస్తే అర్థమవుతోంది.. పెట్రోల్ బంక్ నుంచి బైక్‌పై వెళ్తోన్న సమయంలో.. బైక్‌పై ఉన్న శివశంకర్ తూలినట్టు.. ఆ బైక్ కూడా స్కిడ్ అయినట్టు కనిపిస్తోంది.. ఆ తర్వాత బైక్ హైవే మీదకు రావడం.. ఆ తర్వాత ప్రమాదానికి కారణమైనట్టుగా భావిస్తున్నారు.. ఈ ప్రమాదంలో బస్సులో 19 మంది సజీవదహనం కాగా.. శివశంకర్ కూడా ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే..

# "మొంథా" తుఫాను కారణంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పిజిఆర్ఎస్) రద్దు.

## : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

.తిరుపతి(విజయసారథి):"మొంథా" తుఫాను కారణంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పిజిఆర్ఎస్) రద్దు పరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు "మొంథా" తుఫాను కారణంగా సహాయకచర్యలలో ఉన్నందువలన ప్రజలెవ్వరికీ ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను సోమవారం నాటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా రద్దు చేశామన్నారు. ఈ అంశాన్ని ప్రజలందరూ గమనించి జిల్లా, రెవెన్యు, మండల కేంద్రాలకు వెళ్లరాదని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# మొంథా తుఫాను హెచ్చరిక ల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## కలెక్టర్ హరేందిర ప్రసాద్.



విశాఖపట్నం(విజయసారథి):మంతా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేందిర ప్రసాద్ ఆదేశించారు.శనివారం జిల్లా, మండల,జోనల్ అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడనం (తుఫాన్) కారణంగా రాబోయే 72 గంటలు (3 రోజులు) అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు.ఆస్తి, ప్రాణ, పశు , పంట నష్టం జరగ కుండా అధికార యంత్రాంగం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా, డివిజన్, మండల ,గ్రామ స్థాయి అధికార యంత్రాంగం అంతా పనిచేసే ప్రదేశాల్లోనే (హెడ్ క్వార్టర్స్ లో) ఉండాలని, హెడ్ క్వార్టర్స్ వదలి వెళ్ళ రాదని అన్నారు.ఉద్యోగులకు ఎలాంటి సెలవులు మంజూరు చేయరాదని తెలిపారు.మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చూడాలన్నారు. ఇప్పటికే ఎవరైనా సముద్రంలోకి వెళ్లి ఉంటే ఒడ్డుకు చేరుకోవడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తుఫాను వల్ల భారీ వర్షాలు , పెనుగాలులు వచ్చే అవకాశం ఉన్నందున నది ఒడ్డులో, కొండ వాలులలో, నీటిమంపుకు గురయ్యే పల్లపు ప్రాంతాల్లో ప్రాంతాల్లో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.పల్లపు ప్రాంతాల్లో నీరు చేరితే వెంటనే నీటి తొలగింపునకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.అధికారులు రిలీఫ్ సెంటర్ల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని.చెట్లు పడిపోతే వెంటనే తొలగించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,విద్యుత్ కి అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టాలన్నారు. జనరేటర్లు, డీజిల్ అందుబాటు లో సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. పీహెచ్సీ లలో డాక్టర్లు,వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్. టీమ్ లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.జిల్లా కలెక్టరేట్లో 0891-2590102, 0891-2590100 నెంబర్లతో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి, షిఫ్ట్ ల వారీగా సిబ్బందిని నియమించామని, తుఫాను సమయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

# కర్నూలు ఘటనతో మేల్కొన్న ఆర్‌టిఎ

## ప్రైవేట్ బస్సుల్లో విస్తృత తనిఖీలు

## లక్షల్లో జరిమానాలు విధింపు

అమరావతి,అక్టోబర్25: కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంతో ఆర్టీఏ అధికారులు అప్రమత్తం అయ్యారు.. ఇటు, తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్.. మరోవైపు బెంగళూరులోనూ ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.. దీంతో, కాలం చెల్లిన బస్సులను రోడ్డుపైకి రాకుండా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.. మరోవైపు.. కర్నూలులో బస్సు ప్రమాదం దృష్ట్యా ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు రవాణా శాఖ అధికారులు.. రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ వాహనాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్ బస్సులపై ఈ రోజు ఇప్పటికే 289 కేసులు నమోదు చేశారు.. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 18 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేశారు.. విజయవాడలో సాయంత్రం వరకు దాడులు కొనసాగాయి. ఆర్టీఏ అధికారుల తనిఖీలు.. చేసి అగ్నిమాపక పరికరాలు లేని ప్రైవేటు ట్రావెల్స్‌కు భారీగా జరిమానాలు వించారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఇప్పటి వరకు 7.08 లక్షల రూపాయల వరకు జరిమానా విధించారు.. అత్యధికంగా ఏలూరులో 55 కేసులు నమోదు కాగా.. 3 ట్రావెల్స్ బస్సులు సీజ్ చేశారు.. తూర్పు గోదావరి జిల్లాలో 17 కేసులు నమోదు కాగా.. 4 బస్సులు సీజ్.. కోనసీమ జిల్లాలో 27, చిత్తూరు జిల్లాలో 22, కర్నూలు జిల్లాలో 12, విశాఖలో 7, నంద్యాలలో 4 కేసులు నమోదు చేశారు అధికారులు.. సరైన ధ్రువపత్రాలు లేని 8 బస్సులు, అత్యవసర ద్వారం లేని 13 బస్సులు, ÷ర్ పరికరాలు లేని 103 బస్సులు, ప్యాసింజర్ లిస్టు లేని కారణంగా 34 బస్సులు, ఇతర ఉల్లంఘనలపై 127 బస్సులపై కేసులు నమోదయ్యాయి..

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com